TIMES OF VARTHA (04-01-24)f_times of varha main (13-2).qxd 1/4/2024 6:06 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | గురువారం, 04 - జనవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 181 | పేజీలు 10 | వెల : 6/-


## నేడు ఢిల్లీకి రేవంత్..

**మంత్రిమండలి విస్తరణ, నామినేటెడ్ పదవులు భర్తీపై అధిష్టానంతో చర్చించే ఛాన్స్**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సిఎం రేవంత్ రెడ్డి గురువారం ఢిల్లీ వెళ్లనున్నారు. మరోసారి ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లడంపై రకరకాల ఊహాగానాలు ఉన్నాయి. ఇదే సమయంలో ఆయన ఇంకా పెండింగ్‌లో ఉన్న మంత్రిమండలి విస్తరణ, నామినేటెడ్ పదవులు భర్తీపై కూడా అధినాయ కత్వంతో చర్చిస్తారనే ప్రచారం నడుస్తోంది. గురువారం ఢిల్లీలో ఎఐసిసి భేటీ కానుంది. లోక్ సభ ఎన్నికలపై ఈ మీటింగ్‌లో చర్చించ నున్నారు. ఈ భేటీలో లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై రాష్ట్ర నాయకత్వానికి కాంగ్రెస్ హైకమాండ్ దిశానిర్దేశం చేయనుంది. అందులో భాగంగా వివిధ రాష్ట్రాల సిఎంలు, పిసిసి చీఫ్‌లతో అధిష్టానం సమావేశం కానుంది. ఈ భేటీలో పాల్గొనేందుకు రేవంత్ ఢిల్లీ వెళుతున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు వైఎస్ షర్మిల సైతం హస్తినకు వెళుతున్నారు.

## రాష్ట్రంలో 26 మంది ఐఎఎస్‌ల బదిలీ



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రంలో పెద్ద ఎత్తు ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు బదిలీ అవుతున్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం నియమించిన అధికారులను రేవంత్ సర్కార్ మారుస్తూ వస్తోంది. తాజాగా బుధవారం తెలంగాణలో 26 మంది ఐఎఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. రేవంత్ నేతృత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రంలో పెద్ద ఎత్తు ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు బదిలీ అవుతున్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం నియమించిన అధికారులను రేవంత్ సర్కార్ మారుస్తూ వస్తోంది. బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో సీఎంఓలో కీలక అధికారిగా పనిచేసిన స్మితా సభర్వాల్ కూడా ఈ లిస్టులో వున్నారు. ఈమెకు రేవంత్ రెడ్డి ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తారోనని గత కొద్ది రోజులుగా ఉత్కంఠ నెలకొనగా బుధవారంతో దానికి తెరపడింది. బదిలీ అయిన ఐఎఎస్‌లలో స్టేట్ ఫైనాన్స్ కమీషన్ సభ్య కార్యదర్శిగా స్మితా సబర్వాల్‌ను నియమించింది. నీటిపారుదలశాఖ కార్యదర్శిగా రాహుల్ బొజ్జా, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్య కార్యదర్శిగా స్మితా సబర్వాల్, పురావస్తుశాఖ డైరెక్టర్‌గా భారతి హొళికేరి, గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా మహేశ్ దత్ ఎక్కా, పాడి పరిశ్రమ అభివృద్ధి సమాఖ్య డైరెక్టర్‌గా చిట్టెం లక్ష్మి, కార్మికశాఖ కార్యదర్శిగా కృష్ణ ఆదిత్య, కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శిగా బుద్ధప్రకాశ్, మైనార్టీ గురుకులాల సొసైటీ కార్యదర్శిగా ఎ.ఎం.ఖానమ్, టిఎస్‌ఎంఎస్‌ఐడిసి ఎండిగా ఆర్.వి.కర్ణన్, సిఎంవో జాయింట్ సెక్రటరీగా సంగీత సత్యనారాయణ, ఫైనాన్స్, ప్లానింగ్ ప్రత్యేక కార్యదర్శిగా కృష్ణభాస్కర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా కె.శశాంక, నల్గొండ కలెక్టర్‌గా హరిచందన, జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌గా బి.ఎం.సంతోష్, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌గా అద్వైత్ కుమార్ సింగ్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా వల్లూరు క్రాంతి, ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శిగా అహ్మద్ నజీద్, బిసి సంక్షేమశాఖ ప్రధాన కార్యదర్శిగా బుర్రా వెంకటేశం, జిఎడి కార్యదర్శిగా ఎం.రఘునందన్‌రావు, పంచాయతీరాజ్, ఆర్‌డి కార్యదర్శిగా సందీప్ సుల్తానియా, ఆయుష్ డైరెక్టర్‌గా ఎం.ప్రశాంతిలు ఉన్నారు.

## రాష్ట్రంలో పెట్టుబడులకు సిద్ధం



**సీఎం రేవంత్‌తో భేటీలో అదానీ గ్రూప్ ప్రతినిధులు**

**పరిశ్రమల ఏర్పాటుకు రాయితీలు కల్పిస్తామన్న సీఎం**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణలో పెట్టుబడులకు తాము సిద్ధంగా ఉన్నామని, ఇందుకోసం ప్రభుత్వం నుంచి తగిన సహకారం కావాలని అదానీ గ్రూపు రాష్ట్ర సర్కారును కోరింది. బుధవారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబుతో అదానీ గ్రూపు పోర్ట్‌లు, సెజ్‌ల సీఈవో గౌతమ్ అదానీ పెద్ద కుమారుడు కరణ్ అదానీ, అదానీ ఏరోస్పేస్ ఈసీవో అశీష్ రాజ్‌వన్షి తదితరులు సమావేశమయ్యారు. ఏరో స్పేస్ పార్కు, డేటా సెంటర్‌తో పాటు కొత్త ప్రాజెక్టుల స్థాపనపై చర్చించారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన కోసం పట్టుబడులు పెడతామని అదానీ గ్రూపు ప్రతినిధులు సీఎం దృష్టికి తెచ్చారు. ఇప్పటికే తలపెట్టిన పాత ప్రాజెక్టులను కొనసాగిస్తామని, కొత్త ప్రాజెక్టుల స్థాపనకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం కోరుతున్నామని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్.. అదానీ గ్రూప్ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నా మన్నారు. పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి కల్పన కోసం కొత్త పరిశ్రమలకు తగిన వసతులు, రాయితీలు కల్పిస్తామని చెప్పారు.

**అమరరాజా గిగా ప్రాజెక్టు పురోగతిపై సమీక్ష**

అమరరాజా ఎనర్జీ, మొబిలిటీ సంస్థ సీఎండీ గల్లా జయదేవ్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం బుధవారం సచివాలయంలో సీఎంను కలిసింది. రాష్ట్రంలోని దివిటిపల్లిలో ఏర్పాటు చేస్తున్న లిథియం అయాన్ బ్యాటరీల తయారీకి సంబంధించిన గిగా ప్రాజెక్టు పురోగతిపై ఈ భేటీలో చర్చించారు. అమరరాజా ప్రాజెక్టు వేగంగా అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం మద్దతు ఇస్తోందని, ప్రభుత్వ సహకారంతో తమ ప్రాజెక్టును మరింత విస్తరిస్తామని ఈ సందర్భంగా గల్లా జయదేవ్ పేర్కొన్నారు. న్యూఎనర్జీ, లిథియం అయాన్ బ్యాటరీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఇతర రంగాల్లో మరిన్ని పెట్టుబడులకు సిద్ధమని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం స్పందిస్తూ.. అమరరాజా సంస్థ రాష్ట్రంలో ఏర్పాటు చేసే పరిశ్రమలకు ప్రభుత్వపరంగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. క్లీన్ ఎనర్జీకి తెలంగాణ కట్టుబడి ఉందని, కొత్త పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యత ఇస్తామని వివరించారు.




## లోటుపాట్లను సరిదిద్దుకోవాల్సింది..

- పార్టీ నిర్మాణంపై దృష్టి పెడితే బావుండేది
- బీఆర్‌ఎస్ గెలవకపోతే తెలంగాణ పదం మాయమవుతుంది : బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు
- 'కాంగ్రెస్ 420' హామీలపై బుక్‌లెట్ విడుదల
- వంద రోజుల్లో హామీలు అమలు చేయకపోతే ప్రజలు బొందపెడతారంటూ కాంగ్రెస్‌కు హెచ్చరిక

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గత పదేండ్ల పాలనతోపాటు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ వైపు నుంచి కొన్ని పొరపాట్లు, తప్పిదాలు దొర్లిన మాట వాస్తవమేనని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అంగీకరించారు. వాటిని సరిదిద్దుకుని ఉంటే మెరుగైన ఫలితాలు వచ్చేవని ఆయన అభిప్రాయపడ్డారు. తాము పార్టీ నిర్మాణంపై దృష్టి సారిస్తే బావుండేదని అన్నారు. ఈ ఓటమి నుంచి గుణపాఠాలు నేర్చుకుంటామనీ, తద్వారా పార్టీని బలోపేతం చేస్తామని చెప్పారు. బీఆర్‌ఎస్ పార్లమెంటు స్థానాల వారీగా సన్నాహక సమావేశాలు బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ప్రారంభమయ్యాయి. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ ఎంపీ స్థానం నుంచి ఈ సమీక్షలను ప్రారంభించారు. ఉదయం 11 గంటలకు మొదలైన

మిగతా 8లో..

## 17 నాటికి డేటా ఎంట్రీ పూర్తి

**ప్రజాపాలన దరఖాస్తులపై జిల్లా కలెక్టర్లకు శాంతికుమారి ఆదేశాలు**

**అవసరమైతే ప్రైవేటు డీటీపీ ఆపరేటర్లను వినియోగించుకోవాలని సూచన**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పజాపాలనలో ప్రజల నుంచి స్వీకరిస్తున్న అభయహస్తం దరఖాస్తుల మొత్తం డేటా ఎంట్రీ ఈనెల 17వ తేదీ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజా పాలన నిర్వహ ణ, దరఖాస్తుల డేటా ఎంట్రీపై జిల్లా కలెక్టర్లతో బుధవారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని గామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో గ్రామ సభలను ఏవిధమైన ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహిస్తుండడం పట్ల జిల్లా కలెక్టర్లను సీఎస్ అభినందించారు. ఈనెల 6న ప్రజాపాలన ముగిసిన వెంటనే అందిన దరఖాస్తుల డేటా ఎంట్రీ ప్రక్రియను మండల కేంద్రాల్లో చేపట్టి 17 నాటికి పూర్తి చేయాలన్నారు. మండల రెవెన్యూ అధికారులు, మండల అభివృద్ధి అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ డేటా ఎంట్రీ చేపట్టాలని, ప్రజాపాలన కార్యక్రమం సూపర్‌వైజరీ అధికారిగా ఉన్న జిల్లా స్థాయి అధికారి పర్యవేక్షించాలని ఆదేశించారు.

**నేడు టీవోటీలకు శిక్షణ**

మిగతా 8లో..



## ఇడి సమన్లు మరోసారి బేఖాతరు

**ఇడి ఎదుట హాజరుకాని కేజ్రీవాల్**



న్యూఢిల్లీ: ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) జారీచేసిన తాజా సమన్లను ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ బుధవారం మరోసారి బేఖాతరు చేశారు. తమ పార్టీ అధినేతను అరెస్టు చేసి లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా అడ్డుకోవడమే ఇడి ఉద్దేశమని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ఆరోపించింది. తనకు జారీచేసిన నోటీసు చట్టవ్యతిరేకమైనందున తాను ఇడి ఎదుట హాజరుకావడం లేదంటూ ఇడికి కేజ్రీవాల్ లేఖ రాసినట్లు ఆప్ వర్గాలు తెలిపాయి. ఇదే కేసులో మనీ లాండరింగ్ ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్న ఇడి గతంలో ఆయనకు నవంబర్ 2న, డిసెంబర్ 21న హాజరుకావాలని కోరుతూ రెండు సమన్లను జారీచేసింది.

మిగతా 8లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
04-01-2024



## ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో సావిత్రి బాయిపూలే 193జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఉపాధ్యాయులు,బాలబాలికలు సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కార్యక్రమంలో విద్యార్థులకు ఉపా ధ్యాయులు సావిత్రి బాయి పూలే జీవిత చరిత్రను చదివి వినిపించారు.ఈ సందర్భంగా పలువురు ప్రధా నోపాధ్యాయులు,ఉపాధ్యాయులు మాట్లాడుతూ.సమాజం అంతా ఒక వైపున అజ్ఞాన అంధకారంలో ఉన్నప్పుడు స్త్రీల చదువు అనేది పాపంగా పరిగణించబడే రోజుల్లో సమాజానికి ఎదురు నిలబడి చదువుకున్న వీర వనిత,శూద్రులకు, మహిళలకు విద్య అందని రోజుల్లో వాళ్ళకి విద్య అందించాలని పరితపించి, తానే మొట్ట మొదటి మహిళా ఉపా ధ్యాయురాలిగా మారి నిమ్న కులాల వారికి,మహిళలకు విద్యను అందించిన చదువుల తల్లి అని కొనియాడారు.సమాజ గతిని మార్చిన మహిళా శక్తి, భారత దేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయిన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రి బాయి పూలే ఆశయ సాధన కోసం కృషి చేయడమే ఆవిడకు మనం ఇచ్చే ఘన నివాళి అని అన్నారు.విద్యార్థులు సావిత్రి బాయి పూలే స్ఫూర్తితో చదువుకొవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ప్రజాపాలన కార్యక్రమంలో చేపడుతున్న ప్రజాపాలన సభలలో అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం తల్లాడ మండల కేంద్రం నారాయణపురం, విఎం బంజర పెనుబల్లి మండలం, కల్లూరు మండలం కల్లూరు గ్రామ పంచాయితీ, సత్తుపల్లి మున్సిపాలిటీ13 వ వార్డులలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, ప్రజలకు ప్రజాపాలన కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజల వద్దకే అధికారులు వచ్చి సమస్యల పరిష్కరించే దిశగా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలను అందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 407 గ్రామ పంచాయతీలు,60 వార్డుల్లో ప్రజాపాలన సభలు నిర్వహించి, 1 లక్షా 99 వేలకు పైగా దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. దరఖాస్తులను పూర్తి ఉచితంగా, ముందస్తుగానే ఇంటింటికి అందజేసినట్లు, దరఖాస్తుదారులు తమ దరఖాస్తును నింపి దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలో అందించాలన్నారు. ఈ నెల 28వ తేదీ నుండి జనవరి 6, 2024 వరకు పని దినములలో ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రజాపాలన సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో దరఖాస్తుల స్వీకరణ ప్రశాంతంగా జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. దరఖాస్తు ఫారముతో పాటు ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్ ప్రతులు జతపరిస్తే సరిపోతుందని ఏ ఇతర ధృవీకరణ పత్రాల అవసరం లేదన్నారు. దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందించడం జరుగుతుందని, అట్టి రశీదును జాగ్రత్తగా



భద్రపర్చుకోవాలన్నారు. కుటుంబానికి ఒక దరఖాస్తు సమర్పించాలని, కుటుంబ సభ్యులు ఏ పథక లబ్ది కావాలో అది పూరించాలని ఆయన తెలిపారు. ప్రజాపాలన సభల వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లో సందేహాలు నివృత్తి కొరకు సహాయం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ అప్పారావు,ఏడి ఫిషరీస్ ఆంజనేయ స్వామి,డిఆర్డీవో విద్యా చందన,కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి,ఎంపిడివోలు శ్రీదేవి,రవికుమార్,పెనుబల్లి తహసీల్దార్ ప్రతాప్,సత్తుపల్లి మునిసిపల్ కమీషనర్ సుజాత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ విజేత మల్లారం యువకులు



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండల గంగరమంద గ్రామ పంచాయతీ పరిధి (మొన్ననే నూతనంగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీ) మెట్టు లో,5 రోజుల నుండి వివిధగ్రామాలనుండి 16 జట్లు కబడ్డి ఆటలో పాల్గొన్నాయి.ఈ కబడ్డీ ఆటలో మల్లారం గ్రామ యువకులు మొదటి బహుమతి సాధించారు. అలాగే మెట్టు గ్రామస్తులు క్యారం బోర్డు,చెస్ టెన్నికాయిట్,బ్యాట్మెంటన్, షటిల్ ఆటలను నిర్వహించారు. వాలిబాల్ ఆటలో మొత్తం 22 జట్లు పాల్గొన్నాయి.కబడ్డీ ఆటలో గెలు పొందిన మొదటి జట్టుకు 5000 వేల రూపాయల నగతు బహుమతి అందించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులులుగా పాస్టర్లు రూబెన్,ఇమ్మాన్యుమెల్,సాల్మన్ రాజ్,చరణ్ పాల్గొని బహుమతులు అందించారు.వీరితో పాటు విడిసి అధ్యక్షులు ప్రభుదాస్, ఉపసర్పంచ్ బి యాకోబు, యూత్ సెక్రెట్రి లినేకర్,ప్రశాంత్,అలాగే స్టూవర్డ్ వినయసాగర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ గౌతమ్



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ బుధవారం పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామంలోని పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ చేశారు. పల్లె దవాఖానాలో అందుబాటులో ఉన్న మందుల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ఎంతమంది ఉన్నది పరిశీలించారు. గ్రామంలో ఎంతమందికి బి.పి., షుగర్ లకు మందులు ఇస్తున్నది, ఇంకనూ ప్రయివేటుగా ఎంతమంది మందులు వాడుతున్నది అడిగారు. బి.పి., షుగర్ లకు మంచి మందులు పూర్తి ఉచితంగా అంద జేస్తామని ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.పల్లె దవాఖానలో కుక్క, పాము కాటుకు మందులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పల్లె దవాఖానాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సదుపాయాలతో ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందిస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు.

## మంత్రిని తుమ్మలని మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కలక్టర్



టైమ్స్ అఫ్ వార్త - దమ్మపేట

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు వి.పి. గౌతమ్, ప్రియాంక ఆల లతో కలిసి, బుధవారం దమ్మపేట మండలంలోని గండుగులపల్లి గ్రామంలో రూ. 245 కోట్లతో నిర్మాణంలో ఉన్న సీతా రామ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్టు పంప్ హౌజ్ పనులు పరిశీలించి, సీతారామా ఇరిగేషన్ ప్రాజెక్టు పనులపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకుముందు ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ గండుగులపల్లిలోని మంత్రి స్వగృహంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజాపాలన కార్యక్రమములో పాల్గొని దరఖాస్తులను స్వికరించిన ఆర్డీఓ



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండల చిన్నపూర్ గ్రామంలో, తెలంగాణా ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమములో, ఆర్మూర్ ఆర్డీఓ వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణా రాష్ట్రప్రభుత్వ చేపట్టిన ప్రాజాపాలనలోని 6 గ్యారంటీల కార్యక్రమానికి తనిఖీ చేసి, ప్రజలు ఈ గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ప్రజలు అందించిన వినతులను ఆయన స్వీకరించారు.ఈ కార్యక్రమం ఈ నెల 6 వ తేదీ వరకు జరుగుతుందన్నారు. కార్యక్రమములో ఈయనతోపాటు యండిఓ శ్రీమతి క్రాంతి, ఎంపీఓ తోపారం శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ లక్ష్మిగంగారెడ్డి,మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు, ఎంపీటీసీ మంతెన సత్య నారాయణ, వివిధశాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కల్లూరు మినీ స్టేడియాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



టైమ్స్ అఫ్ వార్త - కల్లూరు

కల్లూరు మినీ స్టేడియాన్ని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ బుధవారం పరిశీలించారు. ఇంకనూ పూర్తి చేయాల్సిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. బాస్కెట్ బాల్ కోర్ట్ మిగులు పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల, కళాశాలల విద్యార్థులను ప్రోత్సహించాలని, క్రీడల పట్ల ఆసక్తి కలిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మినీ స్టేడియాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## అధికారులు ప్రజల సందేహాలను నివృత్తి చేయాలి

### అభయ హస్తం పథకానికి ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలి..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

అభయ హస్తం పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా బోధన్ పట్టణ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో అభయ హస్తం దరఖాస్తు కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా బుధవారం పట్టణంలోని 27,28,29,30 వార్డులలో ఏర్పాటు చేసిన అభయ హస్తం దరఖాస్తు కేంద్రాలను మున్సిపల్ కమీషనర్ ఖమర్ అహ్మద్‌తో కలిసి చైర్ పర్సన్ తూము పద్మావతి సందర్శించారు.ప్రజలతో సంయమనం పాటిస్తూ వారికి సందేహాలు ఏమైనా ఉంటే వాటిని నివృత్తి చేయాలని,అర్హులైన ప్రతి ఒక్కరి దర ఖాస్తును స్వీకరించాలని స్థానిక అధికారులకు సూచించారు.కేంద్రాల వద్ద ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్,అబ్దుల్లా,వలీలుద్దీన్,మేనేజర్ నరేందర్,టిపివో ఆంజనేయులు అధికారులు పాల్గొన్నారు.

## సామాజిక శాస్త్రవేత్త సావిత్రిబాయి పూలే



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సమాజంలో బడుగు బలహీనవర్గాల జీవితాలలో విద్యా వెలుగులు నింపిన సామాజిక శాస్త్రవేత్త సావిత్రిబాయి పూలే స్ఫూర్తిని విద్యార్థినీ విద్యార్థులంతా నింపుకోవాలని గూపన్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. శకుంతలా దేవి అన్నారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు తీవ్రమైన వివక్షకు గురవుతున్న కాలంలోనే అవమానాలను భరించి తను చదువుకోవడమే కాక తనలాంటి మహిళలంతా కూడా చదువుకునే విధంగా వ్యవస్థను సృష్టించిన సావిత్రిబాయి పూలే భారతదేశ సమాజానికి ఎంతో మంచి చేశారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, మంజులత, ఉమాదేవి, ఘనపురం దేవేందర్,

## సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

### తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ స్వామి రావ్ పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సావిత్రిబాయి పూలే జీవితాన్ని విద్యార్థులంతా ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని తెలంగాణ యూనివర్సిటీ ఇంగ్లీష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ స్వామి రావు పిలుపునిచ్చారు. భారత విద్యార్థి ఫెడరేషన్ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కోటగల్లి బాలికల జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కి ముఖ్యఅతిథిగా తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ స్వామి హాజరై మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3న జన్మించి మహిళల జీవితాలలో వెలుగులు నింపారని ఆయన అన్నారు. అదేవిధంగా ఈ




తరం విద్యార్థులంతా సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా స్త్రీలకు విముక్తి కల్పించిన మాతృమూర్తి అని ఆయన కొనియాడారు. తన తొమ్మిదవ ఏటా జ్యోతిబాపూలే గారిని వివాహమాడి మహిళలు ఎందుకు చదువుకోవద్దు అని మహిళలు కూడా పురుషులతో సమానంగా సమాజంలో పరిగణింపబడాలని తన భర్త నుంచి చదువు నేర్చుకుని అనేక ఇబ్బందులు ఎదుర్కొని మొదటి మహిళా టీచర్ గా ఎదిగారన్నారు. అదేవిధంగా పేదలకు ఉచిత విద్యను, నాగపూర్ లో విద్యాలయాలు స్థాపించారని అన్నారు. సత్యశోధక సమాజంను ఏర్పాటు చేసి బాల్యవివాహాలను, అంటరానితనన్ని అంతం చేయాడానికి విశేష కృషి చేశారు అని అన్నారు. అదేవిధంగా రెండు వేల మంది అనాథలను దత్తత తీసుకున్నారని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులంతా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, జ్యోతిబాపూలే, సావిత్రి భాయి పూలే మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నుస్రత్ జహన్, కాలేజి లెక్చరర్ సాయిలు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, రాచకొండ విగ్నేష్, బోడ అనిల్, నగర అధ్యక్ష కార్యదర్శులు విశాల్, పోషమైన మహేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు దీపిక, ఎస్ఎఫ్ఐ నాయకులు వేణు, సందీప్, ప్రసాద్, దినేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.





# దరఖాస్తుల స్వీకరణలో అధికారుల అలసత్వం

### ఉదయం పదిన్నర అయినా జాడలేని అధికారులు...

### ప్రజల ఆగ్రహంతో మెమోజారీ చేసిన ఎంపీడీఓ....











టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రజాపాలన దరఖాస్తు ఫారాలు సమర్పించడం కోసం గ్రామ ప్రజలు ఉదయం నుంచి పడిగాపులు కాస్తున్న ఘటన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని అంబం(వై) గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద చోటుచేసుకుంది.అంబం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించవలసిన అధికారులు ఉదయం10.30 కావస్తున్న జాడ లేకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేశారు.అలసత్వం వహించిన అధికారుల తీరుపై మండిపడుతున్నారు.అధికారులు సమయపాలన పాటించి ప్రజాపాలన దరఖాస్తులు ప్రజల వద్ద నుంచి స్వీకరించాలని ప్రజలు కోరుతున్నారు.ఇట్టి విషయంపై ఎంపీడీఓ గోపాలకృష్ణని చరవాణి ద్వారాసంప్రదించగా తక్షణమే గ్రామ సెక్రటరీ శ్రీనివాస్ పై శాఖపరమైనచర్యల్లో భాగంగా మెమో ఇవ్వడం జరిగిందని ఎంపీడీఓ గోపాలకృష్ణ తెలిపారు.

## ఎడపల్లి మండల కార్మిక, రైతుకూలీ సంఘాల కార్యవర్గం ఎన్నిక



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం,అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం మహాసభ నిర్వహించారు.ఈ మేరకు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.నూతన కమిటీ మండల అధ్యక్షుడిగా కే సుదర్శన్, మండల ప్రధాన కార్యదర్శిగా మధు,ఉపాధ్యక్షులు కొండ్ర లక్ష్మణ్,సహకార్యదర్శి కోశాధికారి కిరణ్‌తో పాటు కమిటీ ఎన్నిక చేశారు.అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం మండల అధ్యక్షులుగా శ్రీపతి మల్లేష్, ఉపాధ్యక్షులుగా హన్మాండ్లు,ప్రధాన కార్యదర్శిగా బండారి లక్ష్మణ్,సహాయ కార్యదర్శిగా ఎర్రన్న, కోశాధికారిగా పోశెట్టిలను ఎన్నుకొన్నారు.ఈ కార్యక్రమానికి డివిజన్ కార్యదర్శి డి రాజేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులకు గత ప్రభుత్వం అనేక మోసాలు చేసిందని,రైతులు ఇబ్బందికర పరిస్థితిలో ఉన్నారన్నారు.రైతు రుణమాఫీ అన్నారని అది పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు.వెంటనే రైతుబంధు నిధులను విడుదల చేయాలని ఆరు గ్యారెంటీలు అమలుచేసి పేద ప్రజలకు అందాలని అఖిలాభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు సంఘం రాష్ట్ర నాయకులు నాగన్న,పార్వతి, రాజేశ్వర్,స్థానిక నాయకులు షేక్ నసీర్,రవి తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయం ప్రారంభం



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ఖమ్మం గొల్ల గూడెం రోడ్డు సత్య సాయి నగర్ రోడ్ నెంబర్ 7 లో నూతనంగా భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం క్యాంప్ కార్యా లయమును రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్ వారి కుటుంబ సభ్యులు బిజెపి నాయకులు,కార్యకర్తలు తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్ మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థిగా పోటీ చేయాలని ఆశాభావంతో ప్రచారానికి ప్రారంభించి కొంతమంది ముఖ్య నాయకులను కలుసుకుంటున్నట్లు తెలిపారు. దేశంలో ప్రతి ఒక్కరికి మరోసారి మోడీ సర్కార్ ప్రభుత్వం రావాలని కోరు కుంటు న్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత పథకాలను,ప్రాజెక్టులను ఆర్థిక దుర్వి నియోగం చేస్తూ న్నారని దుయ్యా బట్టారు.కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో దేశంలోని అన్ని రాష్ట్రాలు, గ్రామాలు,పట్టణాలు,నగరాలు అన్నిటికీ ఆర్థిక సహాయని ప్రాజెక్టులను ఇస్తూ వాటిని ప్రతి ష్టంగా దేశంలో ఉండే విధంగా రక్షణ పరంగా పాలన కొనసాగిస్తుందని మోడీ నాయ కత్వంలో ప్రపంచంలోనే విశ్వ గురువుగా కొనియాడ బడుతూ దేశ ప్రతిష్టను బల పరుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఖమ్మం కన్వీనర్ అల్లిక అంజయ్య , కొత్తగూడెం కన్వీనర్ నరేంద్ర బాబు,ఓబిసి మోర్చా నాయకులు ఆకుల నాగేశ్వరరావు, భారతీయ జనతా పార్టీ మహిళ ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి,లీగల్ సెల్ అధ్యక్షులు కొలిపాక శ్రీదేవి, చంద్ర శేఖం,మోహన్ రెడ్డి , పిల్లల మర్రి వెంకట్ నారాయణ,డాక్టర్ జి వెంకటేశ్వర్లు, మార్తి ప్రసాద, సుధాకర్, శ్రీనివాస్, నరేంద్రబాబు, రవీందర్, జ్వాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు .

## వ్యాక్సినేషన్ను పరిశీలించిన డి పి హెచ్ ఎన్ఓ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని





మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా డి పి హెచ్ ఎన్ఓ అధికారి విమల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు .ఆయాలకు,ఆరోగ్య కార్యకర్తలకు, ఏఎన్ఎం లకు పలు సలహాలు, సూచనలు చేసినారు. అదేవిధంగా ఆన్లైన్లో వ్యాక్సినేస్ కార్యక్రమాన్ని కూడా పరిశీలించారు .సిబ్బంది పనితీరు పట్ల అక్కడ ఉన్న సూపర్వైజర్ పండరీబాయిని అభినందించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణ కోసం చేసే ప్రతి పనిని ప్రజల్లోకి తీసుకెళ్లవలసిన అవసరం ఉందని ,పరిశుభ్రత మొదలగు విషయంలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సూపర్వైజర్ పండరీబాయి ,ఏఎన్ఎం సుజాత ,ఆశాలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించిన అదనపు కలెక్టర్లు



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లాలో కొనసాగుతున్న ప్రజా పాలన సభల నిర్వహణ తీరుతెన్నులను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఇతర జిల్లా ఉన్నతాధికారులు అనునిత్యం క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. ఇందులో భాగంగానే బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా రెంజల్ మండలం సాటాపూర్, ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామాలలో జరిగిన ప్రజా పాలన సభలను పరిశీలించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. యాదిరెడ్డి సిరికొండ మండలంలోని తాటిపల్లి,చిరంపల్లి తదితర గ్రామాలలో జరిగిన ప్రజాపాలన సభలను సందర్శించి నిర్వహణ తీరుతెన్నులను పరిశీలన జరిపారు. సభలకు వచ్చే వారికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని, సరిపడా దరఖాస్తుఫారాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. వీరి వెంట జెడ్పి సి.ఈ.ఓ గోవింద్, డీఆర్డీఓ చందర్ తదితరులు ఉన్నారు.

## ఇచ్చిన మాట ప్రకారం చక్కర కర్మాగారాలను తెరిపించాలి





టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం నిజాం చక్కర కర్మాగారాలను తెరిపించాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐఎం పార్టీ బోధన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని రాకాసిపేట్ కాకయ్యస్వామి మఠంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐఎం పార్టీ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, తెలంగాణలో పరిపాలించిన వివిధ పార్టీల ప్రభుత్వాలు నిజాం చక్కర కర్మాగారాల పట్ల నిర్లక్ష్యం వహించి ఫ్యాక్టరీ మూతపడడానికి కారణమయ్యాయన్నారు. నేడు తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తాము ఎన్నికలలో గెలిస్తే కర్మాగారాలను తెరిపించి కార్మికుల్ని, రైతులని ఆదుకుంటామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. నిజామాబాద్ జిల్లాలోని బోధన్, ఎడపల్లి మండలంలో ఉన్న చక్కర కర్మాగారాలను రెండింటిని తెరిపించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సిపిఐఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐఎం పార్టీ బోధన్ డివిజన్ కార్యదర్శి యేశాల గంగాధర్, సిపిఐఎం పార్టీ జిల్లా నాయకులు మటపతి గంగాధరప్ప, జంబిశెట్టి శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో స్కూల్ బస్ ప్రమాదంలో ఒక్కరు మృతి



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్

మెదక్ పట్టణ కేంద్రంలో బుధవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. కోర్ట్ రోడ్డు చౌరస్తా వద్ద ఎదురెదురుగా వస్తున్నా ఆటో, స్కూల్ బస్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటో బోల్తా పడడంతో ఒక వ్యక్తి అక్కడే మృతి చెందాడు. బోల్తా పడ్డ ఆటోలో డ్రైవర్ ఇరుక్కుపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. అక్కడకు చేరుకున్న పోలీస్ లు, స్థానికులు కలిసి కర్రల సహాయం తో బయటకు తీశారు. గాయాలు అయినా వారిని వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకున్నారు. మృత్యుని వివరాలు తెలియవలసి ఉంది

## ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ చిత్రామిశ్రా





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

బుధవారం ఎడపల్లి మండలంలో కుర్ణపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన సదస్సులో అడిషనల్ కలెక్టర్ చిత్రామిశ్రా పాల్గొని దరఖాస్తుల స్వీకరణ ఆమె పరిశీలించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... అర్హులైన పేదలందరూ ఐదు పథకాలకు ప్రజాపాలన సదస్సులో దరఖాస్తు చేసుకొనే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. ఈమేరకు నిర్వహణ ఏవిధముగా ఉందొ పరిశీలించడం జరిగిందని అన్నారు. దరఖాస్తు దారుల స్వీకరణకు మరో మూడు రోజుల్లో గడువు ముగియనుందని,ఎక్కడైతే దరఖాస్తుల ప్రక్రియ మందకొడిగా ఉందో తెలుసుకొని అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.గడువు ముగియనుండగా జనాల తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉందని దరఖాస్తుల ప్రాతిపదికన కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించడం జరిగిందని,తీసుకొన్న దరఖాస్తులకు రసీదులు తప్పక ఇవ్వాలన్నారు.ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతీ ఒక్కరి దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు.ప్రజా పాలన సదస్సులో అర్హులైన పేదలందరూ ఐదు పథకాలకు దరఖాస్తు చేసుకొనేలా మండల స్థాయి అధికారులు కృషి చేయాలని, దరఖాస్తుల స్వీకరణకు మూడు రోజుల గడువు మాత్రమే ఉందని ఆమె పేర్కొన్నారు.అలాగే ఎడపల్లి మండల కేంద్రంతో పాటు నెహ్రూనగర్ గ్రామంలో కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా పంచాయతీ అధికారి జయసుధ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గోపాల కృష్ణ, ఎంపీఓ సుభాష్ చంద్రబోస్, సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, సెక్రటరీ లు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీద బీసీటీయూ క్యాలెండర్ ఆవిష్కరణ





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చేతుల మీదుగా బీసీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా బిసి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు నోటు పుస్తకాలు,పెన్నులు అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిసి ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర జిల్లా క్యాలెండర్, ఈనెల 12వ తేదీన బిసిటియు ఆధ్వర్యంలో నిర్వహించే సావిత్రి బాయి పూలే అవార్డ్ కార్యక్రమ 9వ వార్షికోత్సవానికి సంభందించిన కరపత్రాలను రాజీవ్ గాంధీ హనుమంతు, అడిషనల్ కలెక్టర్ యాదిరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిసిటియు జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆర్ గోపాలకృష్ణ, అసోసియేట్ అధ్యక్షుడు ఎ.మోహన్, డాక్టర్ డిఎల్ఎన్ స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ. శంకర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు రవికుమార్, డిచ్ పల్లి మండల అధ్యక్షుడు కొట్టాల రామకృష్ణ, మాక్లూర్ మండల బిసిటియు అధ్యక్షుడు గంగోనె సంజీవ్, ఉపాధ్యక్షుడు శ్యామ్ ప్రసాద్, విజయ్, నాయకులు రమణ స్వామి, విజయ్ కుమార్, అంబటి నర్సయ్య, కరిపె రవింధర్ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (04-01-24)f_times of varha main (13-2).qxd 1/4/2024 6:06 AM Page 4



# కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

**- స్వప్నలోక్ కాలనిలో అక్రమ సంఘ భవన నిర్మాణం**

**- కమిషనర్ కు వినతి పత్రం అందజేత**

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి



కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని స్వప్నలోక్ కాలనిలో మున్సిపల్ కు చెందిన స్థలాన్ని ఓ సంఘానికి చెందిన సభ్యులు అక్రమంగా ఆక్రమించి భవన నిర్మాణాన్ని చేపడుతున్నారని బుధవారం స్వప్నలోక్ వాసులు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. కామారెడ్డి పట్టణం నిజాంసాగర్ రోడ్ లో ఎస్ పి ఆర్ పాఠశాల సమీపంలో గల స్వప్నలోక్ కాలనీలో మున్సిపల్ ప్రాంతానికి చెందిన స్థలంలో ఒక సంఘం నాయకులు ఎవరికీ ఎలాంటి సమాచారం లేకుండా సంఘ భవన నిర్మాణం కొరకు నిర్మాణ పనులు చేపట్టారు. స్వప్నలోక్ కాలనీ వెంచర్ ఏర్పాటు చేసిన సమయంలో మున్సిపల్ కు కొంత స్థలాన్ని కేటాయించారు. మున్సిపల్ కు చెందిన స్థలంలో ఆగస్టు నెలలో కామారెడ్డి పట్టణ మున్సిపల్ కమిషనర్ దేవేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ నిట్టు జాహ్నవి, వార్డు కౌన్సిలర్, ఎస్ పి ఆర్ పాఠశాల యాజమాన్యం, కాలనీ వాసులు కలిసి ఆ స్థలంలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ప్రస్తుతం ఆ మొక్కలు పెరిగిన ప్రాంతంలో ఆ మొక్కలను నరికివేసి ఆ స్థలంలోనే దేవునిపల్లికి చెందిన ( స్వప్నలోక్ కాలనికి సంబంధంలేని ) ఒక సంఘం వారు సంఘ భవన నిర్మాణం చేపట్టారు. ఈ విషయం కాలనీలోని అసోసియేషన్ కు గాని, కాలనీ సభ్యులకు గానీ ఎటువంటి సమాచారం లేదు. స్వప్నలోక్ కాలనీకి సంబంధించిన ఈ మునిసిపల్ స్థలంలో ఇతర కాలనీకి చెందినవారు కొందరు వచ్చి సంఘ నిర్మాణం చేపట్టడంతో కాలనీవాసులు వెంటనే ఈ నిర్మాణం చేయకూడదని కోరారు. కాలనీకి కమ్యూనిటీ హాల్ నిర్మించాలి, ఒక సంఘ భవనం నిర్మించడం ఏంటని, వెంచర్ వారు కూడా ఎప్పుడూ దీని గూర్చి మాకు చెప్పలేదని, ఈ వెంచర్లో ఈ నిర్మాణం చేపట్టొద్దని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇక్కడ ఈ నిర్మాణం జరిగినట్లయితే అది స్వప్నలోక్ కమ్యూనిటీ హాల్ గా ఉండాలని కాలనీవాసులు తెలిపారు. ఈ నిర్మాణం ఆపకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అవసరమైతే పోరాటానికి సిద్ధమని హెచ్చరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ దేవేందర్ కు బుధవారం వినతి పత్రం అందించి, ఎలాగైనా కాలనీలో సంఘ భవన నిర్మాణం చేపట్టవద్దని కాలనీవాసులు కమిషనర్ ను కోరారు.

## ఉప్పర్ పల్లి గ్రామంలో ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరణ



టైమ్స్ ఆఫ్ వార్త బిబిపేట - కామారెడ్డి

జిల్లాలోని బిబిపేట మండలం ఉప్పర్ పల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాల దరఖాస్తులను బుధవారం అధికారులు స్వీకరించారు. సి ఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారెంటీ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఉప్పర్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేశారు. ప్రభుత్వ అధికారులు గ్రామాలకు వెళ్లి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు దరఖాస్తు ఫారాలను స్వీకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రసాద్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ రాజ మల్లయ్య, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పుట్ట మల్లేశం, రాజు, సిద్ధరాములు, కిషన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## విప్లవకారులంతా ఏకమై పోరాడాలి...




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

దేశంలో మారిన పరిస్థితులను అవగతం చేసుకొని విప్లవ కారులు ఏకమవ్వాలని సిపిఐ ఎం.ఎల్ ప్రజాపంథా పార్టీ నాయకులు,బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్ పిలుపునిచ్చారు. బుధవారం బోధన్ పట్టణంలో మండల కార్యదర్శి పడాల శంకర్ అధ్యక్షతన సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్ పాల్గొని మాట్లాడారు. గత ఆరు నెలలుగా దేశంలోని మూడు విప్లవ పార్టీలు సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా, సీపీఐ ఎం.ఎల్ ఆర్ఐ,పిసిసి, సిపిఐ ఎం.ఎల్ పార్టీలు చర్చించి ఏకమవ్వాలని నిర్ణయించుకున్నాయని తెలిపారు. అందులో భాగంగానే ఐక్యత మహాసభను మార్చి 3,4,5న ఖమ్మంలో జరపనున్నట్లు పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు రెండు నెలల పాటు ప్రచారం,నిర్మాణ కృషిని కొనసాగించాలని శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. నేడు భారతదేశంలో ఫాసిస్ట్ ప్రమాదం పెరుగుతోందని ఈ తరుణంలో విప్లవ కారులంతా ఐక్యమై పోరాడాలని కోరారు. దేశంలో పాలకులు అధికారాన్ని నిలబెట్టుకొనుటకు సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసగిస్తున్నారని సంక్షేమ ఫలాలు ప్రజలకు అందే విధంగా పార్టీ శ్రేణులు పోరాడాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పాలకులు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక,రైతు వ్యతిరేక,విద్యార్థి,యువజన వ్యతిరేక మహిళా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలకు కార్యకర్తలు సన్నద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పి ఓ డబ్ల్యూ బోధన్ పట్టణ అధ్యక్షురాలు నాగమణి, ఇఫ్టూ జిల్లా నాయకురాలు రెహానా బేగం, నాయకులు గంగయ్య,బాలయ్య,పోశెట్టి,డి.పోశెట్టి,కాజా,పోశెట్టి,శంకర్,ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్

**ఓపెన్ టు కబడ్డీలో 28, వాలీబాల్ 32 జట్లు ప్రాతినిధ్యం**

**విన్నర్ జట్టుకు రూ. 10వేలు, రన్నర్ జట్టుకు**

**రూ. 4444ల నగదు బహుమతులు**

**ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన గ్రామ సర్పంచ్ బద్దం చెన్నారెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్





శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలను గ్రామ సర్పంచ్ బద్దం చిన్నారెడ్డి, బద్దం చంద్రశేఖర్ రెడ్డి, అభిషేక్ రెడ్డి (ఎన్నారై) కలిసి ప్రారంభించారు. గత రెండు దశాబ్దాలుగా ప్రతి సంవత్సరం ఆలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీ కలిసి నిర్వహిస్తున్న ఈ టోర్నీ ఆనవాయితుగా కొనసాగుతోంది. ఓపెన్ టు ఆల్ విధానంలో నిర్వహిస్తున్న ఈ టోర్నీలో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వాలీబాల్ లో 32, కబడ్డీలో 28 జట్లు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఈ టోర్నీలో గెలుపొందిన విజేత జట్టుకు ప్రథమ బహుమతిగా రూ. 10వేల తోపాటు ట్రోఫీని అందజేయనున్నారు. అదేవిధంగా రన్నర్ జట్టుకు రూ. 4444 లతోపాటు టోపీలను బహుకరించమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు దేవాలయ కమిటీ సభ్యులు, వ్యాయమ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్ రెడ్డి, రాజేందర్, గంగాధర్, వ్యాయమ ఉపాధ్యాయులు బి. శ్యామ్, నరేంద్ర చారి, రాజేష్, సురేందర్, నాగేష్, నరేందర్, రాజశేఖర్, శశికుమార్, యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ కేంద్రలను పరిశీలించిన పివిఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీలకు సంబంధించిన అభయ హస్తం, ప్రజాపాలన కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి నందిపేట్, డొంకేశ్వర్, మాక్లూర్ మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజాపాలన దరఖాస్తు దరఖాస్తుల స్వీకరిస్తున్న కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మారంపల్లి,గ్రామంలో ప్రజా పాలన,అభయ హస్తం 6 గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించారు. తల్వేద గ్రామంలో ప్రజా పాలన కేంద్రాన్ని పరిశీలించి, దరఖాస్తుదారులతో ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాల గురించి తెలియజేసి, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసే మేలు గురించి,ఈ ప్రభుత్వం ప్రజల కోసమే పని చేస్తుందని ప్రజలకు ఆయన వివరించారు. అలాగే ఐలాపూర్ గ్రామంలో గల ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని, కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజల కోసమే పని చేస్తున్నారని అన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని,ప్రజల సంతోషమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ఆయన అన్నారు. నందిపేట్,డొంకేశ్వర్,మాక్లూర్ మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డిని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నందిపేట మండల అధ్యక్షులు మాంద మైపాల్,యూత్ కాంగ్రెస్ నాయకులు బైండ్ల ప్రశాంత్,మాక్లూర్ మండల అధ్యక్షులు రవి ప్రకాష్, బ్లాక్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు,మైనార్టీ నాయకులు యూసఫ్,ఆరిఫ్,యువనాయకులు సూరినీడ అనీల్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెంట ఇంద్రన్న,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలి

**పూలే దంపతులకు భారతరత్న అవార్డును ప్రకటించాలి**

**ఈనెల 12న సావిత్రిబాయి పూలే అవార్డుల ప్రధానోత్సవం**

**బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవిడి వినోద్ కుమార్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సావిత్రి బాయి పూలే 193వ జయంతి సందర్భంగా బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఐటిఐ ప్రాంగణంలో గల సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ గొప్ప సంఘసంస్కర్త అయిన సావిత్రి బాయి పూలే జయంతిని ప్రభుత్వం అధికారికంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని, పూలే దంపతులకు భారతరత్న అవార్డును ప్రకటించాలన్నారు. అదేవిధంగా సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో పాఠ్యాంశంగా చేర్చాలన్నారు. ఆమె పేరిట ఏర్పాటు చేసిన బిసిటియు సావిత్రి బాయి పూలే పురస్కారాల కార్యక్రమం 9వ వార్షికోత్సవాన్ని ఈ నెల 12న న్యూ అంబేద్కర్ భవనంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. గోపాలకృష్ణ, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి నర్సయ్య, గౌరవ సలహాదారులు డి. విజయ్ కుమార్, సుదర్శన్, డిచ్ పల్లి మండలం బిసిటియు అధ్యక్షుడు కొట్టాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూర్చాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ రూరల్ శాసన సభ్యుడు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి సూచించారు. డిచ్పల్లి మండలం దూస్ గాంలో బుధవారం కొనసాగిన ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిట్లోకి తెస్తూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. గత నెల 28 నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. ఇంకనూ మిగిలిఉన్న అర్హులైన కుటుంబాలు ఈ నెల 06 తేదీ వరకు కొనసాగే ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా దరఖాస్తులు అందించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తప్పనిసరిగా లబ్ది చేకూరుస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## బాన్సువాడలో అంగరంగ వైభవంగా అయ్యప్ప ఆరట్టు మహోత్సవ వేడుక



టైమ్స్ ఆఫ్ వార్త ు బాన్సువాడ:

బాన్సువాడ అయ్యప్ప ఆలయంలో ఉదయము 7 గంటల నుండి ఆరట్టు ఉత్సవం ప్రారంభమైంది. ఆలయం గర్భగుడిలో ఉన్న మూల విరాట్ అయ్యప్ప విగ్రహం నుండి ఉత్సవ విగ్ర హమునకు, స్వామిని, వేద మంత్రాలతో ఆహ్వానించి ఉత్సవ విగ్రహం తీసుకుని బాన్సువాడ పుర వీధుల గుండా శోభయాత్రగా బయలుదేరి, మధ్యాహ్నం 12:30 గంటలకు కల్కి చెరువు లో చక్రస్థానం చేయించి, అభిషేకాలను వేలంపాటలో దక్కించుకున్న నాగరాజు గురు స్వామి, శ్రీకృష్ణబృందం స్వాములు, కల్కి చెరువు కట్టమీద అభిషేకా లు స్వామి కి చేసినారు. వారి బృందం సభ్యులు అందరికీ ఆలయ పూజారి ఆశీర్వచనం చేసి స్వామిని తీసుకొని ట్రాక్టర్లో ఆలయం కు వచ్చినాము. ఈ కార్య క్రమానికి డాక్టర్, పారిశ్రామిక వేత్త, పైడి ఎల్లారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి స్వామిని చక్ర స్థానం చేయించడం, ఆ కార్యక్రమాన్ని చూసినందుకు అదృష్టం నాకు కలిగించినందుకు బాన్సువాడ అయ్యప్ప స్వాములు అందరికీ ధన్యవాదాలు తెలుపు తున్నానని చెప్పినారు. ఆలయానికి వచ్చిన తర్వాత స్వామిని ఉత్సా విగ్రహం నుండి మూల విరాట్కు స్వామిని వేదమంత్రాలు తో తిరిగి మూలవిరాట్లకు స్వామిని పంపించినతర్వాత అయ్యప్ప ఆలయాన్ని దర్శనార్థం భక్తులకు చూయించినారు. అనంతరంపడి ముట్టించడం జరిగినది. ఈరోజు అన్నదాతగా నిలిచిన తిరుమలాపూర్ నిరుడి కార్తీక్ వారి కుటుంబ సభ్యులు ప్రతి సంవత్సరం మాది రి గ అన్నదానం చేసిన వారికి అయ్యప్ప స్వామి దివ్య ఆశీస్సులు ఉండాలని అయ్యప్ప ఆలయ కమిటీ తరఫున, గురు స్వాముల తరఫున, స్వాముల తరఫున ధన్యవాదములు తెలుపుచున్నాము. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు ముదిరెడ్డి విట్టల్ రెడ్డి, ఆలయ కమిటీప్రతినిధులు,గురు స్వాములు, స్వాములు, మాతా స్వాములు, భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయం నుంచి పాల్గొన్న స్వాములకు, గురు స్వాములకు, భక్తులకు, మాత స్వాములకు, పేరుపేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేశారు.

## ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంఘ సంస్కర్త, భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 192 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సావిత్రి భాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఆమె చేసిన సేవలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగా కిషన్, జంగం శ్రీశైలం, సాయిలు, సాదిక్, నవీన్, శ్రీనివాస్, మహిళా ఉపాధ్యాయులు నీలిమ, కరుణ, మీనా, నవీన, సుష్మ, భవాని, గీత పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

గురువారం,
04-01-2024



# కరోనా వైరస్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**చలి తీవ్రత ఉన్నందున తగు జాగ్రత్తలు పాటించాలి**

**జిల్లా ఆస్పత్రిలో కోవిడ్ కోసం ప్రత్యేక వార్డు ఏర్పాటు**

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

దేశవ్యాప్తంగా కరోనా వైరస్ కొత్త వేరియంట్ విస్తరిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



దేశంలో, ముఖ్యంగా మన తెలంగాణ రాష్ట్రంలో కూడా మళ్ళీ కరోనా కొత్త వేరెంట్ కేసులు నమోదు అవుతున్నందున నగర ప్రజలందరు అప్రమత్తంగా ఉంటూ బయటికి వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా మాస్క్ ధరించాలని, చలి తీవ్రత కూడా ఎక్కువ ఉన్నందున ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా నిజామాబాదు జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో సూపరిడెంట్, వైద్యులతో మాట్లాడి ప్రతేక వార్డు ఏర్పాటు చేశామన్నారు. కాబట్టి ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా ఎటువంటి వ్యాధి లక్షణాలు అనిపించినా వెంటనే హాస్పిటల్ వెళ్లి టెస్ట్ చేసుకొని మిగతా వారికీ సోకాకుండ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రజల తప్పకుండా బయటకు వచ్చేటప్పుడు మాస్క్ ధరించుకోవాలని అర్బన్ నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నేటి బాలలను రేపటి కూలిలుగా మార్చకండి

**వచ్చే జీతానికి న్యాయం చేసే దిశగా విద్యా నేర్పించండి ..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్తో పాటు నిజాంబాద్ ఉమ్మడి జిల్లాలోనీ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పిల్లలకు సరిగ్గ మధ్యాహ్న భోజనం అందుతుందా అంటే లేదని చెబుతున్నారు కొందరు. ఇష్టను సరం వంటలు చేసి పిల్లలకు పెడుతున్నారట అదే విధంగా మధ్యాహ్నం భోజనం పెట్టిన తరు వాత సమయం అయిపోయిన ఉపాధ్యాయులు సమయ పాలన చేయకుండా గంటల తరబడి పిల్లలను ఆట లో నిమగ్నం చేస్తున్నారట.

పాఠశాలలోని ఉపాధ్యాయులు ముచ్చట్లు పెట్టడం కోసమేనా జీతాలు తీసుకునేదంటూ విద్యార్థుల తల్లీ తండ్రులు ప్రశ్నిస్తునారు. ప్రభుత్వం ద్వారా వేల లో జీతాలు తీసుకుంటున్న ఉపాధ్యాయులు పిల్లల కు మెరుగైన విద్యను అందిస్తున్నారా అనేది కోటి రూపాయల ప్రశ్న? ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పిల్లలకు, ప్రయివేట్ పాఠశాలలో చదువుకునే పిల్లలకు మధ్య పోటీ నిర్వహిస్తే ఎందుకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నా విద్యార్థులు చివరి స్థానలో వస్తారు,మెరుగైన విద్య అందకపోవడం వలనే. ఆర్థిక పరిస్థితి సరిగ్గ లేని వారు ప్రభుత్వ పాఠశాల పై నమ్మకం తో పిల్లలను పంపిస్తారు. కాని ఉపాధ్యాయులు చదువు సరిగ్గ చెబుతున్నారా కనీసం క్రమ శిక్షణ నేర్పుతున్నారా అంటే అది లేదు ఎందుక్కయ్య ఉపాధ్యాయులారా నేటి బాలల ను రేపటి కూలీలుగా మారు మంటారా. మీ పిల్లలను ప్రయివేట్ పాఠశాలలో చేర్చి మెరుగైన విద్య నేర్పిస్తారు కూలి వాడి పిల్లల భవిషత్తు ను రోడ్డు పాలు చేస్తారా అన్నట్టు కొందరు నిరాశ చెందుతున్నారు.తీసుకునే జీతాలకు సరిపడ విద్యను ఉపాధ్యాయులు అందించాలని విద్యార్థుల తల్లీ తండ్రులు కోరుతున్నారు.


## పార్టీ అధికారంలో లేనప్పుడు ప్రాణం పోసిన వ్యక్తి కాసుల బాలరాజ్..

**వరుస ఓటములు పాలైన కార్యకర్త చేతు విడని వ్యక్తి కాసుల బాలరాజ్..**

**అధికారం కాంగ్రెస్ ది వచ్చినా కాసుల బాలరాజ్కు హెూదా దొరకకపోవడం బాధాకరం..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గంలో మొదట ప్రజారాజ్యం పార్టీ నుండి పోటీ చేసి, ఆ తరువాత రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన కాసుల బాలరాజుకు, గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే టికెట్ కేటాయించలేదు. అధికారంలో వచ్చిన తర్వాత కాసుల బల్రాజ్ కు ఏదైనా మంచి స్థానం అధిష్టానం ఇస్తది అనుకున్నాము, కానీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జిగా కూడా ఓటమి పాలైన ఏనుగు రవీందర్ రెడ్డి కి అధిష్టానం అప్పగించింది. కాంగ్రెస్ పార్టీ బాన్సువాడలో బ్రతుకుందంటే దానికి మూల కారణం కాసుల బాలరాజ్ అంటున్నారు నియోజకవర్గ ప్రజలు. అలాంటి నాయకుడికి అధిష్టానం గుర్తిస్తాద లేదా స్వార్థ రాజకీయాలు మరల మొదటి వస్తాయా వేచి చూడాల్సి ఉంది. సొంత పార్టీ నాయకులే 16 మంది ఆశవాహులుగా పోటీ చేయడంతో ఈసారి కాసుల బాలరాజ్ కు టికెట్ దొరకకపోవడం అనేది ప్రధాన అంశం. సొంత పార్టీ నాయకులు నుండి ఎదురుదెబ్బలు తగిలిన కాసుల బాలరాజ్ నిలకడగా నిలబడి కాంగ్రెస్ పార్టీ గెలవాలని పార్టీ కోసం కష్టపడ్డారు. మరి ఇప్పుడు కాసుల బాలరాజ్ పరిస్థితి ఏంటి? ఆయనకు ఏ హెూదా కేటాయిస్తారు ఎమ్మెల్సీ కాసుల బాలరాజుకు దొరుకుతాదా లేదా ఏనుగు రవీందర్ రెడ్డి కి ఎమ్మెల్సీ ఇస్తారా, పోస్టులు ఏమైనా కాసుల బాలరాజ్ కు దక్కే అవకాశాలు ఉన్నాయా అన్నట్లు కొందరు నియోజకవర్గ ప్రజలు చర్చించు కుంటున్నారు.



## బ్యాంకు ఖాతాదారులకు అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



మండలంలోని ఉత్తునూర్ గ్రామంలో బుధవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కళాజాత ఆధ్వర్యంలో ఆర్థిక మరియు సాంకేతిక అక్షరాస్యత సదస్సు పై ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఖాతాదారులు ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన, సురక్ష యోజన, అటల్ పెన్షన్ యోజన భద్రతా పథకాలపై కలిగే ప్రయోజనాలను వివరించారు. మొబైల్ బ్యాంకింగ్ సదుపాయం కలిగిన ఖాతాదారులు ఆధార్ కార్డుతో గాని ఏటీఎం ద్వారా డిజిటల్ లావాదేవీలు జరుపుకో వచ్చునని అన్నారు. అపరిచిత వ్యక్తులు, సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి బ్యాంకు ఖాతా వివరాలు ఓటీపీలు అడిగితే చెప్పవద్దని చెబితే ఖాతాలో నుండి డబ్బులు డ్రా చేసుకునే అవకాశం ఉందని మోసపోవద్దని సూచించారు. లావాదేవీలపై బ్యాంకు అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోతే సాయవ్వ రాములు, ఉప సర్పంచ్ శివ, ఎంపీటీసీ రాంచందర్ రావు, బ్యాంక్ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ ఇంపాక్ట్ శిక్షణ

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంపాక్ట్ ఆధ్వర్యంలో శిక్షకురాలు సింధురెడ్డి మంగళవారం ప్రేరణ తరగతులను నిర్వహించారు. పరీక్షలు అంటే విద్యార్థులు భయపడ కూడదని, కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని, పరీక్షల సమయంలో సరళమైన ఆహార పదార్థాలు తీసుకోవాలని తగు సూచనలు చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు సింధురెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాకిషన్, ఉపాధ్యాయులు సాయిలు, సాదిక్, జంగం శ్రీశైలం, నవీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనతో ప్రజలు సంతోషంగా ఉన్నారు

**మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫియోద్దీన్**

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



ప్రజా పాలన కార్యక్రమంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారంటి పథకాలు ఎల్లారెడ్డి నియోజక వర్గం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాలతో ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తుందన్నారు. మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫియొద్దిన్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు అత్యధికంగా 6 గ్యారంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. ఇకముందు కూడా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు ఉపయోగపడే విధంగా ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు సుఖ సంతోషాంగా ఉండాలనే ఉద్దేశంతో ఆరు గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకాలను 100 రోజులలో ప్రజలకు అందించే లక్ష్యంగా కాంగ్రెస్ వుందన్నారు. బిఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ప్రజలు విసిగిపోయారని అన్నారు. అందుకే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని అన్నారు. అనంతరం హైదరాబాద్ లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా రఫియోద్దీన్ కలిశారు.

## జాతీయ కరాటే పోటీలో పాల్గొన్న మొదీలి గ్రామ యువకుడు కాగుల విష్ణువర్ధన్ యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

హైదరాబాద్ లో జరిగిన జాతీయ కరాటే పోటీలలో పలు రాష్ట్రాలనుండి శిక్షణ పొందిన యువకులు భాగస్వాములయ్యారు. కాగా పోటిలలో గాంధారి మండలంలోని ముదెల్లి గ్రామానికి చెందినా కాగులా పద్మ -మోహన్ యాదవ్ దంపతుల మొదటి సంతానమైన కాగుల విష్ణు వర్ధన్ యాదవ్ బోధన్ జూనియర్ కళాశాలలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఫస్ట్ ఇయర్ లో460 మార్కులకు గాను 442 మార్కులు సాదించాడు. కరాటే పై మక్కువ తో కరాటేలో శిక్షణ పొందుతున్నాడు. జాతీయ కరాటే పోటిలలో స్పైరింగ్ ఫైట్ విభాగాలలో సిల్వర్ మెడల్ సాదించి తన సత్త చాటాడు . అటు చదువులో, ఇటు కరాటేలో ఉత్తమంగా రానిస్తున్నందుకు కాలేజి యాజమాన్యంతో పాటు, ముదెల్లి గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేసారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో ఎదిగి గ్రామానికి, మండలానికి, జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి, మంచి పేరు ప్రాక్యతలు తెచ్చి పెట్టాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా సంఘ సంస్కరిణి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు బసవపురం లక్ష్మీ నరసయ్య, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గొప్ప సంస్కర్త అని, ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళ సాదరిత కోసం పోరాడిన మాతృమూర్తి అన్నగారిన వర్గాల బాలికల విద్యా కోసం సామాజిక దురాచారాలను రూపుమాపడం కోసం కృషి చేశారన్నారు. స్త్రీల విద్య అభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళల సకల హక్కుల కోసం పోరాడిన మహనీయురాలు అని కొనియాడారు. మహిళలను చైతన్య పరచడానికి 1852లో మహిళ శివ మండల్ స్థాపించారని, దేశంలో బహుజనులు కోసం మొట్టమొదటి పాఠశాల ప్రారంభించడం జరిగిందని, సావిత్రిబాయి పూలే నుంచి ఆదర్శంగా తీసుకొని సామాజిక సేవకు దేశాభివృద్ధికి అందరం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ గిరిబాబు, ఓబీసీ మోర్చా నాయకులు శీల శ్రీనివాస్, కిషోర్, శివప్రసాద్, ఎర్రం సుధీర్, మారుతి, శ్రవణ్ గౌడ్, గడ్డం రాజు, రాథోడ్, సుందర్ సింగ్, చిన్నకారి నరేష్, శ్రీనివాస్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య శ్రీరాముని అక్షింతల ఊరేగింపు



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

మండలంలోని ఉత్తునూరు గ్రామంలో బుధవారం అయోధ్య శ్రీరాముని అక్షింతలను అంగరంగ వైభవంగా ఊరేగించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి గీతాలు ఆలపిస్తూ ప్రధాన వీధుల గుండా శోభయాత్ర నిర్వహించారు. శ్రీరామ నామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య నుంచి పంపించిన పూజిత అక్షింతలను కండెరాయ ఆలయం వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున మంగళహారతులతో అక్షింతలకు స్వాగతం పలికారు. శ్రీరాముని కర సేవకులుగా గ్రామస్తులు అందరూ ముందుకు కదిలి వచ్చారు. జై శ్రీరామ్.. జై శ్రీరామ్.. అంటూ నినాదాలతో ప్రధాన వీధులన్నీ మార్మోగాయి. అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం వందల ఏళ్లుగా ఎదురుచూస్తున్న భక్తుల కళ నెరవేరడం పట్ల సంతోషంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వీ.డి. సి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే193 వ జయంతి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ బీసీ స్పెషల్ హాస్టల్ ఆవరణలో బుధవారం బడుగు బలిహీన వర్గాల ఆశాజ్యోతి, సామాజిక సంఘ కర్త, భారతదేశ మొదటి పంతులమ్మ, సావిత్రిబాయి పూలే 193 వ జయంతి ఉత్సవాన్ని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీసీ విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ భారతదేశంలోని మొదటి మహిళా ఉపాధ్యాయుల్లో ఒకరు,సంఘ సంస్కర్త, కవి అని మహారాష్ట్రలోని జ్యోతిబా పూలేతోకలిసిభారతదేశంలోఆమెకీలక పాత్ర పోషించింది అని తెలిపారు. ఆమె భారతదేశ స్త్రీవాద ఉద్యమానికి మార్గదర్శకురాలిగా పరిగణించబడుతున్నారు. ఆమె కులం, లింగ ప్రాతిపదికన ప్రజల పట్ల వివక్ష, అన్యాయాన్ని తొలగించడానికి కృషి చేసింది అని తెలిపారు . ఆమె, ఆమె భర్త భారతదేశంలో స్త్రీ విద్యకు మార్గదర్శకులని, వారు తమ మొదటి బాలికల పాఠశాలను 1848లో పూణేలో తాత్యాసాహెబ్ భిడే నివాసం, భిదేవాడలో ప్రారంభించారని తెలిపారు. ఆమె జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో పొందుపరచాలని బీసీ విద్యార్థి సంఘం ప్రభుత్వానికి కోరుతున్నదిఅని తెలిపారు. మహాత్మ జ్యోతిరావు, సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర పాఠ్య పుస్తకాల్లో పొందుపరచాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు విజయ్ కుమార్, మండల అధ్యక్షులు రాఘవ. చరణ్. సాయి తేజ. భాస్కర్ .తదితరులు, పాల్గొన్నారు.





## తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపా దాస్ మున్షి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఏనుగు రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నూతన ఇంచార్జ్‌గా నియమించబడిన దీపా దాస్ మున్షిని బుధవారం నిజాంబాద్ ఉమ్మడి జిల్లాల మంత్రి జూపల్లి కృష్ణారావు తో మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ పరిస్థితి వివరించిన బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

## దరఖాస్తు దారులు సమర్పించే అంశాల పట్ల పూర్తి అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

టైమ్స్ ఆఫ్ వార్త - సత్తుపల్లి



ప్రజాపాలన గ్రామ సభల్లో దరఖాస్తు దారులు సమర్పించే అంశాలపట్ల పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ గ్రామ సభల నిర్వహణ అధికారులను ఆదేశించారు. బుధవారం సత్తుపల్లి మండలం కాకర్లపల్లి నిర్వహిస్తున్న ప్రజాపాలన సభను కలెక్టర్ తణిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజాపాలన సభల్లో ప్రజలు అందిస్తున్న దరఖాస్తులు పరిశీలించి కలెక్టర్ స్వయంగా అవగాహన కల్పించారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి ఏ పథక లబ్ధి కావాలో అది పూరించేలా తెలియజేయాలని ఆయన తెలిపారు. ప్రతి దరఖాస్తును రిజిస్ట్రరులో నమోదు చేయాలన్నారు. గ్రామ సభలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా క్రమపద్ధతిలో దరఖాస్తులు స్వీకరించాలని అధికారులకు సూచించారు. ప్రజాపాలన సభల వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లో దరఖాస్తుదారుల సందేహాలు నివృత్తి కొరకు సహాయం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్‌డిఓ అశోక్‌చక్రవర్తి, జిల్లా యువజన సర్వీసులు, క్రీడాభివృద్ధి అధికారి సునిల్ రెడ్డి, సత్తుపల్లి తహాశీల్దారు యోగీశ్వరరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తు ప్రక్రియలో ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

టైమ్స్ ఆఫ్ వార్త - మంచిర్యాల జిల్లా ప్రతినిధి



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం దరఖాస్తు ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరం లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి శేషాద్రి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి నరేందర్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ, చెన్నూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సిడాం దత్తులతో కలిసి ప్రత్యేక అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారులు, తహాశిల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ప్రజాపాలన కార్యక్రమ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి లబ్దిదారుడికి సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా డిసెంబర్ 28, 2023 నుండి ఈ నెల 6వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుదారులకు దరఖాస్తు ఫారలు అందుబాటులో ఉంచాలని, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో జనాభాకు అనుగుణంగా దరఖాస్తు ఫారలు సరఫరా చేయాలని, ప్రతి ఇంటికి దరఖాస్తు ఫారలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించే ప్రాంతాలలో ఖచ్చితంగా పాటించాలని, దరఖాస్తు ఫారలు నింపడంలో ప్రజలకు అనుమానాలు నివృత్తి చేసేందుకు, తొలగించేందుకు హెల్ప్ డెస్క్ పని చేయాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరు పథకాల ఫలాలు పొందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని, రేషన్ కార్డు మంజూరు కొరకు చేసుకునే ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా స్వీకరించాలని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమ నిర్వహణ కొరకు నియమించిన ప్రత్యేక అధికారులు వారి పరిధిలో కార్యక్రమంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రజల సౌకర్యార్థం హెల్ప్‌్క కౌంటర్లు, త్రాగునీరు, టెంట్లు, కౌంటర్ల కొరకు టేబుళ్ళు, క్యూ లైన్ల కొరకు బారీకేడ్లు ఏర్పాట్లను పరిశీలించాలని, దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందించాలని, కార్యక్రమ నిర్వహణలో ఏమైనా సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దరఖాస్తుల రసీదులను భద్రపరుచుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త -మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి



ప్రజా పాలన దరఖాస్తుల రసీదులను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక ప్రజలకు తెలిపారు. బుధవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని పురస్కరించుకొని కురవి మండలం లోని కంచర్ల గూడెం తండా, కంచర్ల గూడెం గ్రామాలను కలెక్టర్ సందర్శించి అభయహస్తం పథకం కింద స్వీకరిస్తున్న దరఖాస్తుల ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తుదారులతో మాట్లాడుతూ అధికారులకు దరఖాస్తుల అందజేసి స్వీకరించిన రసీదులను పదిలంగా భద్రపరుచుకోవాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం పరిశీలిస్తూ దరఖాస్తు లను త్వరితగతిన స్వీకరించేందుకు దరఖాస్తుదారుని పూర్తి పేరు, సెల్ నెంబర్ తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. తద్వారా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం సులభతరం అవుతుందని తెలియజేశారు. అనంతరం దరఖాస్తులను కలెక్టర్ స్వయంగా స్వీకరించి రసీదును అందజేశారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో సరస్వతి వ్యవసాయ శాఖ అధికారి ఇతర శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్‌లో జోరుగా అభయహస్తం దరఖాస్తు ఫారాల విక్రయాలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన అభయ హస్తం పథకాన్ని అర్హులైన నిరుపేదలందరికీ లబ్ధి చేకూర్చేందుకు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా అభయహస్తం పేరుతో డిసెంబర్ నెల 28 నుండి జనవరి 6 వరకు హయత్ నగర్ త్రీ సర్కిల్ పరిధిలో దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసి అధికారులు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. ఈ క్రమంలో ఇదే అదునుగా భావించిన కొందరు జిరాక్స్ సెంటర్ షాపులు,ఇతర దుకాణాల్లో అభయ హస్తం దరఖాస్తు ఫారాలను జిరాక్స్ తీసి 10,20 రూపాయల చొప్పున అమ్మకాలు జరుపుతున్నట్లుగా ప్రజల నుండి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తు చేసుకునే వారికి అభయ హస్తం దరఖాస్తు ఫారాలను ఉచితంగా అందజేస్తున్నారనే విషయం తెలియని కొందరు నిరక్షరాస్యులు ఇతర ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ కోసం జిరాక్స్ సెంటర్ ల వద్దకు వెళితే వాటితో పాటు దరఖాస్తు ఫారాలను డబ్బులకు విక్రయిస్తు సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయంపై టైమ్స్ ఆఫ్ వార్త ఎల్బీనగర్ ప్రతినిధి హయత్ నగర్ సర్కిల్ 3 డిప్యూటీ కమిషనర్ పి. రవికుమార్ ను ఫోన్ లో వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తమ వద్ద లక్ష అభయ హస్తం దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉన్నాయని, సర్కిల్ లోని ప్రతి ప్రజాపాలన కేంద్రం వద్ద పదివేల దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉన్నాయన్నారు. దరఖాస్తు చేసుకునే వారు బయట ఫారాలు కొనుగోలు చేయవద్దని ఆయన సూచించారు. జిరాక్స్ సెంటర్లలో ఇతర షాపుల్లో అభయ హస్తం దరఖాస్తు ఫారాలు విక్రయిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని డిప్యూటీ కమిషనర్ హెచ్చరించారు. బయట షాపుల్లో దరఖాస్తు ఫారాలు విక్రయిస్తున్నట్లుగా ఎవరి దృష్టి కైనా వస్తే తమకు సమాచారం అందించాలని డిసి తెలిపారు.

## మంత్రిని తుమ్మలని మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కలక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - దమ్మపేట



రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు వి.పి. గౌతమ్, ప్రియాంక ఆల లతో కలిసి, బుధవారం దమ్మపేట మండలంలోని గండుగులపల్లి గ్రామంలో రూ. 245 కోట్లతో నిర్మాణంలో ఉన్న సీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్టు పంప్ హౌజ్ పనులు పరిశీలించి, సీతారామా ఇరిగేషన్ ప్రాజెక్టు పనులపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకుముందు ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ గండుగుల పల్లిలోని మంత్రి స్వగృహంలో మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## స్టేట్ లెవెల్ ట్రిపుల్ జంప్‌లో ప్రతిభకు బ్రాంజ్ మెడల్

### ఘనంగా సన్మానించిన మండల విద్యాధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో భాగంగా నిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రతిభ ట్రిపుల్ జంప్ లో బ్రాంజ్ మెడల్ సాధించింది. వర్ని మండలంలోని శ్రీనగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో వ్యాయామ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఎం. ప్రతిభ ఇటీవల హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన తెలంగాణ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో 40 ఏళ్ల వయోపరిమితి కేటగిరిలో ప్రాతినిధ్యం వహించింది. ఇందులో భాగంగా ట్రిపుల్ జంప్ ఈవెంట్లో అద్భుత ప్రతిభను ప్రదర్శించి మూడో స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్ ను దక్కించుకుంది. ఈ సందర్భంగా వర్ని మండలంలోని ఎస్ఎన్ పురం బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల విద్యాధికారి శాంతకుమారి, కాంప్లెక్స్ హెచ్ఎం సాయన్న చేతుల మీదుగా ప్రతిభను శాలువా, పూలమాలతో సత్కరించి మెడల్, సర్టిఫికెట్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు శ్రీలత, అక్సా, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో పాల్గొంటున్న కాంగ్రెస్ నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో ప్రజా పాలనలో భాగంగా మాజీఎమ్మెల్యే, బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి సూచనల మెరకు బుధవార అంకొల్, హాజిపుర్, గ్రామలలో దరఖాస్తుల స్వీకరణ లోపాల్గొన్న కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నందు పటేల్, మండల కార్యదర్శి శివప్రసాద్, నరేష్పటేల్,సంతోష్ రెడ్డి, మైషా బోయ్, నారాయణ. కిషన్, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడలో ఘనంగా బారాస 6వ వార్డు అధ్యక్షుడు వడ్ల శివ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని సంగమేశ్వర్ కాలనీ ఆరవ వార్డు బారాస అధ్యక్షుడు వడ్ల శివ జన్మదిన వేడుకలను బుధవారం బరాస నాయకులు, కార్యకర్తలు, ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, పూలమాల, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బారాస సీనియర్ నాయకులు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్, ఆరవ వార్డ్ కౌన్సిలర్, షేక్ జుబేర్, బారాస స్థానిక నాయకులు ఫారూఖ్, మంద శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో అయోధ్య శ్రీరాముని అక్షింతల శోభాయాత్ర...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని 33వ వార్డులో అయోధ్య శ్రీరామ మందిర అక్షింతల శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణంలోని శ్రీరామాలయంలో అయోధ్య శ్రీరామ మందిర పూజిత అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బుధవారం బోధన్ పట్టణంలోని ద్యాకం కాలనీ లో గలా దక్షిణముఖి హనుమాన్ మందిరం నుండి ఘనంగా ఊరేగింపు నిర్వహిం చారు. ప్రతి ఇంటికి తిరిగి అక్షింతలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గుంత గంగాధర్, సాయ గౌడ్,ద్యాకం శ్రీకాంత్,ఐరేండ్ల రాజు,దుపాల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బోర్ మోటర్ రిపేర్ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలో రాబోయే రెండు రోజులు మిషన్ భగీరథ మంచినీళ్లు సరఫరా నిలిచిపోతున్నందున పంప్ హౌస్ లో నీళ్లు సరఫరా చేసే రెండు మోటర్లలో ఒక మోటర్ చెడిపోయిన కారణంగా రిపేర్ చేయిస్తున్న మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, కమిషనర్ రమేష్,మల్లారెడ్డి వారితోపాటు తదితరులు ఉన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
04-01-2024


## సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



హయత్ నగర్ మండల కేంద్రంలో బుధవారం దళిత బహుజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర రవీందర్ ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక విప్లవకారిని భారతదేశ తొలి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే అన్నారు. సావిత్రిబాయి పూలే రచయిత్రి అన్ని వర్గాల అభ్యున్నతికి తన భర్త మహాత్మ జ్యోతిబాపూలే ప్రోత్సాహంతో ఎంతో కృషి చేశారన్నారు. సావిత్రిబాయి పూలే మహారాష్ట్ర సతారా జిల్లాలో నయాగం అనే గ్రామంలో లక్ష్మీబాయి పేద రైతు కుటుంబానికి చెందిన కండో నోసే పటేల్ దంపతులకు 1831 జనవరి మూడున జన్మించారన్నారు. తన తొమ్మిదవ ఏటనే మహాత్మ జ్యోతిబాపూలేతో వివాహం జరిగిందని, అతి చిన్న వయసులోనే తన భర్త నిన్న జాతుల వారి కోసం చేస్తున్న పోరాటాన్ని చూసి చలించి తన భర్త ద్వారా చదువుని నేర్చుకొని నిన్న కులాల మహిళల కోసం మహిళలకు చదువు నేర్పి దేశంలో 52 పాఠశాలలు నెలకొల్పడం జరిగిందన్నారు. అంతటి గొప్ప తల్లి జయంతిని మనం జరుపుకోవడం మన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా జరపడంతో పాటు ఉపాధ్యాయుల దినోత్సవం గా జరపాలని అన్ని రాజకీయ పార్టీలు దళిత ప్రజా సంఘాలు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే లాగ ఏక తాటిపైకి రావలసిన అవసరం ఉందన్నారు. ఇంతటి సభను ఏర్పాటు చేసిన ఎర్ర రవీందర్ దళిత బహుజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు ఎత్తరి భీమ్రాజు, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్,గంగని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ దీఎని కలిసిన జక్కిడి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి బుధవారం టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ సమక్షంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీపదాస్ మున్షినీ మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రోగుల ప్రాణాలు కాపాడేందుకు ప్రైవేటు డ్రోన్ ద్వారా నిమిషాలలో మందుల చేరివేత

### ప్రయోగాత్మకంగా బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రి అధికారులు ప్రయోగం సఫలం..

### కేవలం 4 నిమిషాల్లో 25 కిలోల మందులు 34 కిలోమీటర్ దూరం ప్రయాణం



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



అత్యవసర పరిస్థితులలో రోగుల ప్రాణాలు కాపాడేందుకు కావలసిన మందుల చేరివేత కోసం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ లో నిర్వహించ బడుతున్న ఎయిమ్స్ ఆసుపత్రి డాక్టర్లు ప్రయోగాత్మకంగా ప్రైవేట్ డ్రోన్లను ప్రయోగాత్మకంగా నిమిషాలలో మందులను చేరవేసి విజయం సాధించారు. ఎయిమ్స్ ఆస్పత్రి అధికారులు పర్యవేక్షణలో భువనగిరి మండలం బొల్లెపల్లి ఆరోగ్య కేంద్రం నుండి మందులు తీసుకొని భువనగిరి ఏరియా ఆసుపత్రి చేరుకొని అటునుండి ఎయిమ్స్ ఆసుపత్రికి కేవలం నాలుగు నిమిషాలలో 34 కిలోమీటర్ల దూరం చేరవేసింది. ఈ డ్రోన్లు సెన్సార్ సహాయంతో మానవరాహిత డ్రోన్ ల ద్వారా కేంద్ర ప్రభుత్వం నిమిషాలలో మందులు చేరివేత బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం భారతదేశంలోనే ప్ర ప్రథమమని బిజెపి రాష్ట్ర నాయకులు హరికిషన్ గౌడ్ తెలిపారు. అంతేగాక ప్రధాని మోడీ ఆర్టిఫిషియల్ ఇంటెలి జన్సీతో పాటు మిషిన్ లర్నింగ్ (ఎం ఎల్) హెల్త్ కేర్ సిస్టంను వృద్ధి చెందేందుకు చర్యలు చేపట్టడంతో మనుషుల ఆరోగ్య పరీక్షలలో ఖచ్చితమైన ఫలితాలు వస్తాయని అందుకోసమే ఈ ప్రయత్నం డ్రోన్ల ద్వారా మందులు చేరివేత కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా కలిగి ఉన్న ఎయిమ్స్ ఆస్పత్రులలో ప్రారంభించ నున్నారు. విమానాల ఆకారంలో ఈ మానవ రహిత డ్రోన్లు తయారు చేయటం పట్ల ప్రజల హర్షం వ్యక్తపరిచారు. ఈ ప్రయోగం జిల్లా ఎయిమ్స్ ఆస్పత్రి నుండి బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రి వరకు కేవలం ఐదు నిమిషాల వీధిలో చేరుకోవడం పట్ల ఎయిమ్స్ ఆస్పత్రి అధికారులు హర్షం వ్యక్తపరిచారు.

## అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

### సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడం అభినందనీయం

### ప్రజా పాలనలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:




అర్హత గల ప్రతి ఒక్కరూ ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని సకాలంలో దరఖాస్తులను అందజేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య సూచించారు. బుధవారం వర్ధన్నపేట మండలం కడారిగూడెం గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని, అభయస్తం 6 గ్యారంటీల పథకం దరఖాస్తుల స్వీకరణను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక సర్పంచ్ మంద సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో కలెక్టర్ మాట్లాడారు. గ్రామాన్ని జిల్లాలో ఓడిఎఫ్, ఓడిఎఫ్ ప్లస్ ఆదర్శ గ్రామముగా తీర్చిదిద్దుటకు సర్పంచ్ సతీష్ కి సహకరించిన గ్రామ సమైక్య సభ్య సంఘాల ప్రతినిధులను, గ్రామస్తులను అభినందించారు. గ్రామంలో పెండింగ్లో ఉన్న పలు సమస్యలను సర్పంచ్ సతీష్ కోరిన విధంగా పరిష్కరించుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పిటిసి మార్గం బిక్షపతి, ఆర్డీవో ప్రజా పాలన ప్రత్యేక అధికారి జిడిఏ సురేష్ కుమార్, ఎంపీడీవో రాజ్యలక్ష్మి, డిప్యూటీ తహసిల్దార్ వినయ్ రెడ్డి, ఉప సర్పంచ్ తిరుపతి రెడ్డి, ఏపీవో నాగేశ్వరరావు, సిసి గోలి కొమురయ్య, ఐసిడిఎస్ విద్యుత్ పిఆర్ అండ్ ఆర్ డి, వివిధ శాఖల అధికారులు, వార్డు మెంబర్లు, క్షేత్రస్థాయి సిబ్బంది భాగ్యలక్ష్మి, మంద హైమా, మహిళా స్వయం సహాయక బృందాల లీడర్లు, సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కుంటలో పడి వ్యక్తి మృతి

### మృతదేహం కోసం గాలిస్తున్న పోలీసులు, స్థానికులు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



చేపల వేటకు వెళ్లి ఓవ్యక్తి ప్రమాదవశాత్తు కుంటలో పడి మృతి చెందిన ఘటన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం దమ్మన్నపేటకు చెందిన బెజ్జం వెంకట నరసింహులు(70) ఈనెల 2వ తేదీ మంగళవారం సాయంత్రం చేపల వేటకు వెళ్లాడు. తెల్లారే సరికి కూడా నరసింహులు ఇంటికి రాకపోవడంతో అనుమానించిన కుటుంబసభ్యులు కుంట దగ్గరికి వెళ్లి అతని కోసం వెతికారు. కుంట దగ్గర బట్టలు చూసిన కుటుంబీకులు, స్థానికులు చేపలు పట్టబోయి ప్రమాదవశాత్తూ అందులో పడి చనిపోయి ఉంటాడని అనుమానించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఈతగాళ్లను రప్పించి నరసింహులు జాడ కోసం వెతికినప్పటికీ ఫలితం లభించలేదు. కుంటలో మొరం కోసం తీసిన గుంతలు చాలా లోతుగా ఉన్నందున నరసింహులు లోపల ఎక్కడో చిక్కుకుపోయి ఉంటాడని స్థానికులు భావిస్తున్నారు.

## రాయపర్తిలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



మహిళా హక్కులే మానవ హక్కులు అని వివరించిన భారత తొలి మహిళ ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని దళితరత్న అయిత మల్లేష్ పేర్కొన్నారు. చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 193వ జయంతి పురస్కరించుకొని రాయపర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే నిర్వాహన కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి దళితరత్నలు అయి మల్లేష్, అయిత యాకయ్య, దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గబ్బెట బాబు మల్లన్న టీం పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ గాడిపెల్లి యాకన్న పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి ఆదర్శ మహిళ ఉపాధ్యాయురాలని సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా హక్కులపై ఎలుగెత్తి వారికి చైతన్య దీపికగా పేర్కొన్నారు. సంప్రదాయ సమాజపు కట్టుబాటులను బ్రాహ్మణవాద చాందన ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశంలో 1848లో పాఠశాలను ప్రారంభించిన మహనీయురాలని కొనియాడారు. భర్త మహాత్మ జ్యోతిరావు పూలే సహకారంతో ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి 18 ఏళ్ల వయసులోనే బాలికలకు విద్యను నేర్పించే బాధ్యత చేపట్టారన్నారు. మహిళా సేవ మండల్ సత్యశోదక్ సమాజాన్ని స్థాపించి అనేక మూఢాచారాలు మద్యపానానికి వ్యతిరేకంగా బలమైన ఉద్యమం నడిపారన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని ఆశ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సునీత, రోజా, రాణి, మమత, రోహిణి, ఉమాదేవి, స్వర్ణ, నాయకులు కొంగ బిక్షపతి, సత్తుపల్లి రాజు, అయిత మారుతి, గాడిపెల్లి రాజు, లాలూ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమామిడిపల్లిలో వృద్ధురాలి అనుమానాస్పద మృతి

### మంత్రాల నెపంతో హత్య.. నలుగురు నిందితులు అరెస్ట్

### పరారీలో మరొక నిందితుడు

### వారం రోజుల్లోనే కేసును ఛేదించిన పోలీసులు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:




హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం ఒంటిమామిడిపల్లిలో వృద్ధురాలు గోనె సోమలక్ష్మి అనుమానాస్పద మృతి కీలక మలుపు తిరిగింది. మద్యం మత్తులో సొంత కుమారుడే హత్య చేశాడని పుకార్లు వ్యాపించినప్పటికీ పోలీసుల విచారణలో అసలు విషయం బయటపడింది. మంత్రాల నెపంతో ఐదుగురు వ్యక్తులు సోమలక్ష్మిని హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. డీసీపీ రవీందర్ బుధవారం విలేఖరుల సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం, డిసెంబర్ 26 రాత్రి గోనె సోమలక్ష్మి ఇంటి ముందు ఖాళీ స్థలంలో శవమై కనిపించింది. మద్యానికి బానిసైన కొడుకు సాయిలే, సోమలక్ష్మిని చంపేసి ఉంటాడని కుటుంబసభ్యులు అప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు విస్తృతంగా దర్యాప్తు జరిపి, వారం రోజుల్లోనే కేసును ఛేదించి అసలు నేరస్తులను అరెస్టు చేశారు. సోమలక్ష్మి చావుకు ఆమె కొడుకు సాయిలు కారణం కాదన్న పోలీసులు, మంత్రాల నెపంతో గోనె రాజు మరొక నలుగురు కలిసి సోమ లక్ష్మిని చంపేశారని తెలిపారు. డిసెంబర్ 12వ తేదీన గోనె రాజు కుమారుడు గోనె మధు చనిపోయాడు. సోమలక్ష్మి మంత్రాలు చేయడం వల్లే మధు చనిపోయాడని మధు కుటుంబసభ్యులు అనుమానించారు. దాంతో ఆమెను అంతం చేయాలని పథకం పన్నారు. మద్యం విషయంలో సోమలక్ష్మికి, ఆమె కుమారుడు సాయిలుకు ప్రతి రోజు గొడవలు జరుగుతూ ఉంటాయి. కాబట్టి సోమలక్ష్మిని చంపి, ఆ నెపాన్ని సాయిలుపై నెట్టేసి తప్పించుకోవాలని ప్లాన్ వేశారు. ఆ క్రమంలో డిసెంబర్ 26 రాత్రి సోమలక్ష్మి ఇంటి ముందు నిద్రిస్తున్న సమయంలో గోనె రాజు, అతని కుమారుడు అనిల్, బంధువులు పెండ్లి యుగేందర్, ముస్కు రాజశేఖర్, అనుమల రంజిత్ అయిదుగురు కలిసి సోమలక్ష్మి తలపై బలంగా కొట్టి చంపేశారు. అనంతరం శవాన్ని మంచంపై పడుకోబెట్టి చద్దరు కప్పి వెళ్లిపోయారు. ఐతే, హత్య విషయంలో పోలీసులు పకడ్బందీగా దర్యాపు చేసే సరికి రాజు, అతని బంధువుల ప్లాన్ బెడిసి కొట్టింది. పోలీసులు నలుగురు నేరస్థులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి, అనంతరం రిమాండుకు తరలించారు. మరో నిందితుడు అనుమల రంజిత్ పరారీలో ఉన్నాడని, త్వరలోనే అతన్ని కూడా అరెస్టు చేస్తామని డీసీపీ వివరించారు. ఈ సమావేశంలో మామునూరు ఏసీపీ సతీష్, సీఐ శ్రీనివాస్, ఎస్సై నవీన్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

ఐనవోలు మండల కేంద్రంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలను బుదవారం సామాజిక కార్యకర్త రాజారపు రాజ్ కుమార్ ప్రజాపతి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించి, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ ముఖ్య నాయకులు అమరవాది సారంగపాణి, కోట నర్సయ్య మాట్లాడుతూ ఆడపిల్ల చదువుల కోసం కృషి చేసిన మహిళ, భారతదేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే అని అన్నారు. పూలే తన 9వ ఏట వయసులో 12 ఏళ్ల జ్యోతిరావు పూలేతో బాల్య వివాహం మన జాతి వికాసానికి బాటలు వేసిందన్నారు. బాల్య వివాహాలకు, మూఢనమ్మకాలకు, సతిసహగమానానికి వ్యతిరేకంగా వితంతువు పునర్వివిహాల కొరకు ఉద్యమం చేశారన్నారు. స్త్రీలకు విద్యను దూరం చేసిన సమాజంలో అక్షరాలు నేర్పలేని అజ్ఞానంలో మూఢనమ్మకాలతో మగ్గుతున్న అందకార భారతావనిలో ఒక వేగుచుక్క అని, సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి, మహిళ హక్కుల కోసం విశేష కృషి చేశారని అన్నారు. అన్యాయాన్ని ఎదిరించడానికి సమాజాన్ని మార్చడానికి మనమెందుకు ప్రయత్నించకూడదా...? అని, ఆమె స్ఫూర్తిని నిలబెట్టే బాధ్యత మన అందరిదని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమరవాది సారంగపాణి బీసీ సంఘము రాష్ట్ర కన్వీనర్, కోట నర్సయ్య గౌడ సంఘము నాయకులు, అమరవాది రవి బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు, ముదరకొల రాజు ఎస్ఎంసి చెర్మన్, గూడ ఆగరెడ్డి, పట్టపురం ఎల్లగౌడ్, అమరవాది శ్రీకాంత్, ఉప్పునుతుల రమేష్, అమరాజు మల్లేశం, సాంబయ్య, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరగనున్న గ్రామ సభలు

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ప్రజాపాలన ఆరవ రోజు (04-01-2024) గురువారంనాడు జిల్లాలో 21 మండలాలు, నాలుగు మున్సిపాలిటీల పరిధిలోని 104 ప్రదేశాలలో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. షెడ్యూల్ ప్రకారం మండల/గ్రామ/మున్సిపాలిటీలలో గ్రామ సభల నిర్వహణ జరుగుతుందన్నారు. ఉదయం షెడ్యూల్ లో 8 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు బోనకల్ మండలం తూటికుంట్ల, చింతకాని మండలం గాంధీనగర్ కాలనీ, ప్రొద్దుటూరు, ఏన్కూరు మండలం బురదరాఘవాపురం, తిమ్మారావుపేట, కల్లూరు మండలం కిష్టయ్యబంజర, కల్లూరు, చిన్నకోరుకొండి, కామేపల్లి మండలం గోవింద్రాల, కొత్తలింగాల, ఖమ్మం రూరల్ మండలం చిన్నవెంకటగిరి, ఏదులాపురం, కొణిజర్ల మండలం మల్లుపల్లి, తుమ్మలపల్లి, కూసుమంచి మండలం జీళ్ళచెరువు, మంగలితండా, తురకగూడెం, మధిర మండలం ఖమ్మంపాడు, మధిర మున్సిపాలిటీ 18 వ వార్డు, 2 వ వార్డు, ముదిగొండ మండలం వల్లభి, వెంకటాపురం, నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెం, సుర్దేపల్లి, పెనుబల్లి మండలం పెనుబల్లి, బయ్యన్నగూడెం, రఘునాథపాలెం మండలం రాములు తండా, పంగిడి, సత్తుపల్లి మున్సిపాలిటీ 15 వ వార్డు, సత్తుపల్లి మండలం రేజెళ, రామగోవిందాపురం, సింగరేణి మండలం కొత్తతండా, పాటిమీదిగుంపు, తల్లాడ మండలం వెంగన్నపేట, మల్లారం, తిరుమలాయపాలెం మండలం రఘునాథపాలెం, దమ్మాయిగూడెం, సుద్దవాగుతండా, వేంసూరు మండలం వివెంకటాపురం, కందుకూరు, వైరా మండలం తాటిపుడి, వైరా మున్సిపాలిటి 11 వ వార్డు, ఎర్రుపాలెం మండలం వెంకటాపురం, సఖినవీడు గ్రామాల్లో, మధ్యాహ్నం షెడ్యూల్ లో 2.00 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు బోనకల్ మండలం ఆళ్లపాడు, చింతకాని మండలం పాతర్లపాడు, నాగిలికొండ, ఏన్కూరు మండలం తూతకలింగన్నపేట, జన్నారం, కల్లూరు మండలం హనుమాతండా, కల్లూరు, చిన్నకోరుకొండి, కామేపల్లి మండలం గోవింద్రాల, పొన్నెకల్, ఖమ్మం రూరల్ మండలం గుదిమళ్ళ, ఏదులాపురం, కొణిజర్ల మండలం రామనర్సయ్యనగర్, కొండవనమాల, కూసుమంచి మండలం అగ్రహారం, ఈశ్వరమాదారం, మధిర మండలం మహాదేవపురం, మధిర మున్సిపాలిటీ 21 వ వార్డు, 1 వ వార్డు, ముదిగొండ మండలం వల్లభి, గోకినెపల్లి, నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం, రామచంద్రాపురం,పెనుబల్లి మండలం పెనుబల్లి, తుమ్మలపల్లి, రఘునాథపాలెం మండలం రేగులచలక,ఎన్విబంజర, సత్తుపల్లి మున్సిపాలిటీ 17 వ వార్డు, సత్తుపల్లి మండలం సిద్దారం, పాకలగూడెం,సింగరేణి మండలం గుంపెల్లగూడెం,ఎర్రబోడు,తల్లాడ మండలం పినపాక, రేజెర్ల, తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు, మేడిదపల్లి, వేంసూరు మండలం అమ్మపాలెం, కందుకూరు,వైరా మండలం గన్నవరం,వైరా మున్సిపాలిటీ 12 వ వార్డు,ఎర్రుపాలెం మండలం బుచ్చిరెడ్డిపాలెం,ఇనగాలి గ్రామాల్లో సభలు ఉంటాయన్నారు. ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ఉదయం 41వ డివిజన్ సీక్వెల్‌రోడ్, చెరువుబజార్,43వ డివిజన్ రేవతి సెంటర్,44 వ డివిజన్ శ్రీరామ్ నగర్, 46 వ డివిజన్ సారథినగర్,47 వ డివిజన్ కాల్వొడ్డు,మంచికంటి నగర్, బొక్కలగడ్డ, 48వ డివిజన్ వెంకటేశ్వరనగర్, పద్మావతినగర్,49 వ డివిజన్ మామిళ్ళగూడెం,మధ్యాహ్నం 41 వ డివిజన్ సీక్వెల్ రోడ్,చెరువుబజార్,43 వ డివిజన్ రేవతి సెంటర్, 44వ డివిజన్ శ్రీరామ్ నగర్, 46 వ డివిజన్ సారథినగర్, 47వ డివిజన్ కాల్వొడ్డు, మంచికంటినగర్,బొక్కలగడ్డ,8 వ డివిజన్ వెంకటేశ్వరనగర్, పద్మావతినగర్, 49 వ డివిజన్ మామిళ్ళగూడెం ప్రాంతాలలో ప్రజాపాలన సభలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
04-01-2024


## 17 నాటికి డేటా ఎంట్రీ పూర్తి

(మొదటి పేజీ తరువాయి)..

డేటా ఎంట్రీకి జిల్లా స్థాయిలో శిక్షణ ఇచ్చేందుకు రాష్ట్ర స్థాయిలో ట్రైనీ ఆఫ్ ట్రైనర్ (టీవోటీ)లకు 4వ తేదీన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ టీవోటీలు జిల్లా స్థాయిలో డేటా ఎంట్రీ ఏవిధంగా చేయా లన్న దానిపై 5న శిక్షణ ఇస్తారని చెప్పారు. డేటా ఎంట్రీ సందర్భంగా దరఖాస్తుదా రుల వివరాల నమోదులో ఆధార్ నంబర్, తెల్ల రేషన్ కార్డులను ప్రామాణికంగా తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇందుకుగాను జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న డీటీపీ ఆపరేటర్ల సేవలను ఉపయోగించుకోవాలని, అవసరమైతే ప్రైవేటు ఆపరేటర్లను నియమించుకోవాలని సీఎస్ శాంతికుమారి సూచించారు.

### 2వ తేదీ నాటికి 57 లక్షల దరఖాస్తులు

మంగళవారం నాటికి దాదాపు 57 లక్షల దరఖాస్తులు అందాయని సీఎస్ తెలిపారు. ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి ప్రజాపాలన నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినందున దరఖాస్తు ఇవ్వని వారు, మరోసారి తిరిగి దరఖాస్తులు ఇవ్వడానికి అవకాశం ఉందన్న విషయాన్ని ప్రజలకు తెలపాలని కూడా సీఎస్ స్పష్టం చేశారు. టెలి కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, జీహెచ్ ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, పంచాయతీ రాజ్ కమిషనర్ హనుమంతరావు పాల్గొన్నారు.

## లోటుపాట్లను సరిదిద్దుకోవాల్సింది..

(మొదటి పేజీ తరువాయి)..



ఈ సమావేశం సాయంత్రం 5 గంటల వరకూ కొనసాగింది. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రులు జోగు రామన్న, వేముల ప్రశాంత్‌రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తదితరులతో కేటీఆర్ మాట్లాడారు. ఆదిలాబాద్ నియోజకవర్గ సమావేశంలో మొత్తం 26 మంది మాట్లాడారనీ, వారందరూ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా తమ అభిప్రాయాలను వెల్లడించారని అన్నారు. మరో 176 మంది తమ అభిప్రాయాలను రాసిచ్చారని తెలిపారు. వాటన్నింటినీ అధినేత కేసీఆర్‌కు అందజేస్తామని చెప్పారు. బీఆర్ఎస్ ఇంటికో ఉద్యోగమిస్తామని చెప్పి ఇవ్వలేదనే కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తాము అదే స్థాయిలో తాము తిప్పికొట్టలేకపోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశం మొత్తం మీద అత్యధిక ఉద్యోగాలు, అత్యధిక శాతం జీతాలు ఇచ్చింది తమ ప్రభుత్వమేనన్న విషయాన్నీ చెప్పుకోలేక పోయామని వాపోయారు. ఇలాంటి చిన్న చిన్న లోపాలను సవరించుకుంటే బాగుండేదనే అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైందన్నారు. స్థానికంగా ఎమ్మెల్యేల మీదున్న వ్యతిరేకత పార్టీని దెబ్బకొట్టిందని తెలిపారు. వారి మీద కోపంతోనే బీఆర్ఎస్ వ్యతిరేకంగా ఓటేశాం తప్ప, కేసీఆర్ మీద అభిమానం లేక కాదంటూ క్షేత్రస్థాయిలో ప్రజలు అనుకుంటున్నారనే విషయం తమ సమీక్షలో తేలిందని వివరించారు.

### కాంగ్రెస్‌వి '420' అబద్ధాలు

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మొత్తం 420 హామీలనిచ్చిందని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అవన్నీ అబద్ధాలంటూ కొట్టిపారేశారు. వాటిని పుస్తక రూపంలో తీసుకొచ్చామనీ, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలందరికీ పంచుతామని వివరించారు. తాను ఇచ్చిన వాగ్దానాలను వంద రోజుల్లో అమలు చేస్తానంటూ కాంగ్రెస్ హామీనిచ్చిందని గుర్తు చేశారు. అలా చేయకపోతే ప్రజలే ఆ పార్టీని బొందపెడతారని హెచ్చరించారు. రైతు బంధు డబ్బులు, వరికి బోనస్ ఏమయ్యాయంటూ ఇప్పటికే ప్రజలు నిలేస్తున్నారని హెచ్చరించారు. అధికారం కోసం కాంగ్రెస్ అలవిగాని విధంగా అడ్డగోలు హామీలను ఇచ్చిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన స్థాయిని మరిచి, బీఆర్ఎస్ పైనా, గత ప్రభుత్వంపైనా ఇష్టానుసారంగా నోరు పారేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ నాయకుల ఆగడాలు కూడా మరీ ఎక్కువైపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు రాష్ట్ర విభజన హామీలు అమలు చేయని బీజేపీ కూడా తెలంగాణ పట్ల వివక్ష చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంటులో ఏనాడైనా తెలంగాణ సమస్యలపై మాట్లాడారా..? అని ప్రశ్నించారు. ఆయా పార్టీలకు చెందిన తెలంగాణ ఎంపీలు హైకమాండ్ కూర్చోమంటే కూర్చోవాలి, నిలబడమంటే నిలబడాలంటూ ఎద్దేవా చేశారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో గెలవాలనీ, లేదంటే పార్లమెంటు నుంచి తెలంగాణ పదమే మాయమైపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంటు స్థానాల వారీగా సన్నాహక సమావేశాలు పూర్తయ్యాక (ఈనెల 22 తర్వాత) తమ తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని వెల్లడించారు. పార్లమెంటు స్థానాలతోపాటు జిల్లాలు, మండలాలు, గ్రామ స్థాయిలో ఇలాంటి సమావేశాలను నిర్వహించటం ద్వారా క్యాడర్‌ను కార్యోన్ముఖులను చేస్తామని తెలిపారు. పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో సైతం ఇదే రకమైన విధానాన్ని అనుసరిస్తామని కేటీఆర్ తెలిపారు.

## ఇడి సమన్లు మరోసారి బేఖాతరు

(మొదటి పేజీ తరువాయి)..

ఈ రెండు సమన్లకు కేజ్రీవాల్ ఈ విధంగానే స్పందిస్తూ ఇడి ఎదుట హాజరుకాలేదు. కాగా..ఈ పరిణామంపై బిజెపి నాయకుడు, కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ తీవ్రంగా స్పందిస్తూ ఇడి సమన్లను కేజ్రీవాల్ వరుసగా తప్పించుకుంటూ ఏదో తప్పు జరిగిందని సూచిస్తున్నారని అన్నారు. దేశంలో ఇప్పటివరకు ఆప్ వంటి అతి పెద్ద అవినీతి పార్టీ లేదని, ఆ పార్టీకి చెందిన పలువురు మంత్రులు ఇప్పటికే జైలుకు వెళ్లారని ఠాకూర్ తెలిపారు. అయితే ఈ ఆరోపణలను ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ ఖండించారు. ఎన్నికల ముందే కేజ్రీవాల్‌కు ఇడి ఎందుకు నోటీసు పంపించిందని ఆయన ప్రశ్నించారు. ఎన్నికలలో ప్రచారం చేయకుండా అడ్డుకోవడానికే కేజ్రీవాల్‌కు నోటీసు పంపించారని ఆయన ఆరోపించారు. ఏ హోదాలో కేజ్రీవాల్‌కు సమన్లు జారీచేశారో ఇడి ఇప్పటివరకు జవాబు చెప్పలేదని ఆయన అన్నారు. ఆయనను సాక్షిగానా లేక నిందితుడిగా పిలుస్తున్నారా అని భరద్వాజ్ ప్రశ్నించారు. ఎక్సైజ్ పాలసీ కేసు యావత్తు రాజకీయపరమైందని, లోక్‌సభ ఎన్నికల్లో కేజ్రీవాల్ పాల్గొనకుండా అడ్డుకోవడమే దీని వెనుక ఉన్న అసలు ఉద్దేశమని ఆయన చెప్పారు. కేజ్రీవాల్‌ను అరెస్టు చేసేందుకు బిజెపి పన్నిన కుట్రగా ఈ కేసును ఆయన అభివర్ణించారు. ఇడికి కేజ్రీవాల్ మరో లేఖ రాశారని, కాని ఆయన వేసిన ప్రశ్నలకు ఇడి నుంచి ఇప్పటివరకు సమాధానం లేదని మరో ఢిల్లీ మంత్రి ఆతిషి తెలిపారు. సమన్లు చట్టవిరుద్ధమని ఇడి అధికారులకు కూడా తెలుసునని, బిజెపి కార్యాలయం నుంచి తమకు ఆదేశాలు వచ్చాయన్న వాస్తవాన్ని వారు చెప్పలేని పరిస్థితిలో ఉన్నారని ఆతిషి ఆరోపించారు. కేవలం ఇండియా కూటమికి చెందిన నాయకులకే ఇడి నుంచి సమన్లు జారీ అవుతున్నాయని ఆమె తెలిపారు. ఏడాదిన్నర నుంచి దర్యాప్తు చేస్తున్నప్పటికీ ఒక్క రూపాయి అవినీతికి చెందిన సాక్ష్యాన్ని కూడా సంపాదించలేకపోయారని ఆమె తెలిపారు. లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే సమన్లు జారీచేశారని, లోక్‌సభ ఎన్నికల కోసం అన్ని పార్టీలు సమైక్యమవుతున్నాయి కాబట్టే ఇడి ద్వారా ప్రతిపక్షాన్ని అందం చేయాలని బిజెపి భావిస్తోందని ఆమె ఆరోపించారు.



# రైతులు, మత్స్య సంపదకు శాపంగా మారుతున్న గుర్రపు డెక్కల మొక్కలు..?

**గుర్రపు డెక్కల మొక్కలను చంపేందుకు ప్రైవేటు అద్దె డ్రోన్లతో విష రసాయనాలతో పిచికారి చేయించుతున్న మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల నాయకులు**

**చెరువు శివారులోని సాగు భూములవారి నాట్లకు విష రసాయనాలు సోకడంతో ఎండిపోతున్న పొలాలు**

**ఫిర్యాదులు అందిన పట్టించుకోని వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులకు ఫిర్యాదు**

**ఉమ్మడి నల్గొండ జిల్లాలో నిర్వహించబడుతున్న డ్రోన్ల సంస్థకు డీజీసీఏ అనుమతులు ఉన్నాయా?**

**రైతుల ఫిర్యాదు విచారణ చేపట్టనున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ.**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

మూసి పారివాహక ప్రాంతాలలోని చెరువులలో గుర్రపుడెక్కల మొక్కలతోపాటు వయ్యారి భామ గడ్డి, వివిధ రకాల గడ్డి మొక్కలు విస్తరించడంతో అన్నదాతలకు, మత్స్య సంపదకు శారాఘాతంగా మారుతుంది. ప్రతి సీజన్‌లో అన్నదాతలు విత్తనాల ఎంపిక దగ్గర నుండి పంట చేతికి వచ్చేంతవరకు, ప్రతి సీజన్‌లో ఏర్పడే అతివృష్టి, అనావృష్టితో నష్టపోతున్న అన్నదాతలకు, ప్రత్యేకంగా మూసి పారివాహక ప్రాంతాలలో కలిగి ఉన్న చెరువులలో, నీరు పారే కాలువలలో సహజ సిద్ధంగా విస్తరిస్తున్న గుర్రపుడెక్కల మొక్కలు, చెరువు ప్రాంతమంతా విస్తరించడంతో జీవనోపాధి కోసం చేపలను పెంచే మత్స్య పారిశ్రామిక సంఘాల నాయకులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా చెరువులలో చేపలను పెంచేందుకు మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు లక్షలాది చేప పిల్లలను ప్రతి సీజన్‌లో అందజేస్తున్న విషయం తెలిసిందే.

ఈ క్రమంలో చెరువులలో విస్తరిస్తున్న గుర్రపుడెక్కల మొక్కలతో పాటు గడ్డి మొక్కలను చంపేందుకు చెరువులు మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి లేని ప్రైవేట్ డ్రోన్లను అద్దెకు మాట్లాడుకుని గుర్రపు డెక్కల మొక్కలను చంపేందుకు డైక్లోవర్ ప్రాస్, ప్యారా చూట్ రసాయన మందులు విషయతుల్యం కలిగి ఉంటాయి. ఈ క్రిమిసంహారక మందులతో మత్స్య పారిశ్రామిక సంఘాల నాయకులు గుర్రపు డెక్కల మొక్కలు చంపేందుకు పిచికారి చేయిస్తున్నట్లు చెరువు ఆయకట్టు ప్రాంతాల రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషతుల్యం పిచికారి నీరు పారి గాలి సోకి



సీజన్‌లో నాట్లు వేసిన వరి ఎండిపోతుందని యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం సూరె పల్లి పెద్ద చెరువు ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు అన్నదాతలు భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ లో అక్రమ ప్రభుత్వ అనుమతి లేని అద్దె డ్రోన్ల ద్వారా విష రసాయనాలతో పిచ్చిగారి చేస్తు న్నారని ఆరోపిస్తూ మత్స్య పారిశ్రామిక సంఘాల నాయకులపై, ప్రైవేట్ డ్రోన్ల తో విషతుల్యంతో కూడిన రసాయన మందులను పిచికారి చేసిన నిర్వాహకులపై ఫిర్యాదు చట్టపర చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు భువనగిరి రూరల్ పోలీసులు ఆర్ సి కె/బి జీ ఆర్(ఆర్)/ఆర్ సి హెచ్ కె డి/ 311223/ 01157/2023 నెంబర్ ద్వారా కేసు నమోదు చేసుకొని రైతులకు రసీదు ఇచ్చారు.

ఇదిలా ఉండగా ప్రభుత్వాలు రైతులకు అండగా ఉంటామని ప్రకటనలకు పరిమితం అవుతున్నాయి తప్పా వాస్తవంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలలో ముఖ్యంగా చెరువులలో విస్తరిస్తున్న గుర్రపుడెక్కల మొక్కల నివారణ కోసం పటిష్టమైన చర్యలు చేపట్టకపోవడంతో సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు కనీసం సాగు భూముల పర్యవేక్షణ చేయటంలో పూర్తిగా విఫలమవుతున్నారని రైతు సంఘాల నాయకులు, చెరుకింద వరి సాగు చేస్తున్న అన్నదాతలు ఆరోపిస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతుల సాగు భూములను పరిశీలించి, భూసార పరీక్షలు నిర్వహించి, భూములు ఆరుతడి పంటలకు యోగ్యమైనాయా, వరి సేద్యానికి యోగ్యమైనదా అన్న విషయంపై సమగ్ర విచారణ జరిపి, రైతులతో సమావేశాలు ఏర్పాటుచేసి ప్రభుత్వానికి నివేదికలు అందించాల్సి ఉంటుంది. కానీ నేటితరం వ్యవసాయ శాఖ అధికారులు ఎవరో రైతులు సైతం గుర్తుపట్టలేకపోతున్నామని రైతు సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. అంతేగాక రైతులు పురుగుల మందుల వినియోగాన్ని తగ్గించడానికి, ఇంటిగ్రేటెడ్ వేస్ట్ మేనేజ్మెంట్ తో పర్యావరణ కాలుష్యాన్ని నియంత్రింప్ప చేసేందుకు మండల వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అదేవిధంగా చెరువుల పరిరక్షణ కోసం నీటిపారుదల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వానికి నివేదికల అందించాల్సి ఉంటుంది. అంతేగాక పంట దిగుబడికి సంబంధించి వ్యవసాయ యాంత్రీకరణతో పాటు శాస్త్రవేత్తలతో గ్రామాల వారీగా అవగాహన సదస్సు ఏర్పాటు చేసి చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. కానీ వ్యవసాయ





శాఖ అధికారులు, చిన్న నీటిపారుదల శాఖ అధికారుల పనితీరుపై పర్యవేక్షణ చేసే అధికారులు, రైతు సంఘాల నాయకులు లేకపోవడంతో ఇస్తాను సారంగా కార్యాలయాలకు వచ్చి జీతాలు తీసుకుంటున్నారని రైతు సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

### వ్యవసాయ, చిన్న నీటిపారుదల శాఖ అధికారులపై చర్యలు చేపట్టాలి

**టీపీసీసీ రాష్ట్ర నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్ డిమాండ్**



యాదాద్రి భువనగిరి జిల్లా చెరువులలో విస్తరిస్తున్న గుర్రపు డెక్కల మొక్కలు, వయ్యారి భామ గడ్డి మొక్కలు తోపాటు ఇతర మొక్కలను కూకటివేళ్లతో తొలగించకుండా తాత్కాలికంగా మొక్కల సంహారం కోసం, విషతుల్యంతో కూడిన క్రిమి సంహారక మందులతో పిచికారి కొట్టిస్తున్న వారిని గుర్తించి చర్యలు చేపట్టాలని టీపీసీసీ రాష్ట్ర నాయకులు తంగళ్ళ పల్లి రవికుమార్ డిమాండ్ చేస్తున్నారు. మీ శతర్యం కలిగిన నీరు తాగిన పశువులు, చెరువులో కలిగి ఉన్న మత్స్య సంపద మృతి చెందే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. మందులతో ఎండి పోయిన నారు మళ్లు విచారణ జరిపి వ్యవసాయ వ్యవసాయ శాఖ అధికారులు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ప్రైవేటు అద్దె డ్రోన్ల వినియోగంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆంక్షలున్నప్పటికీ ఇష్టాను సారంగా ప్రైవేట్ వ్యక్తులు అద్దె డ్రోన్ల వినియోగం పై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని తంగళ్ళపల్లి రవికుమార్ డిమాండ్ చేస్తున్నారు.

## లిఫ్ట్ పేరుతో యువతి వేధింపులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

జూబ్లీహిల్స్ లో కిలాడీ లేడీ అరెస్ట్ అయ్యింది. రోడ్డు మీద వెళ్లే వారిని లిఫ్ట్ అడగడం, వాహనంలో ఎక్కిన తర్వాత రేప్ చేసేందుకు ట్రై చేశావు అంటూ ఫిర్యాదు చేస్తా అని బెదిరిస్తూ డబ్బులు గుంజుతున్న మహిళను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లో వెళితే సయిదా నయిామా సుల్తానా అనే మహిళ జూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్ నుంచి కెబిఆర్ పార్క్ దాకా లిఫ్ట్ కావాలని కారులో వస్తున్న పరమానందను ఆపింది. సరే అని పరమానంద ఆమెను ఎక్కించుకున్నాడు. కొద్ది దూరం ప్రయాణించగానే తనకు డబ్బులు ఇవ్వాలని నయిామా సుల్తానా డిమాండ్ చేసింది. లేకుంటే తనను రేప్ చేశావని పోలీసులకు ఫిర్యాదు చేస్తానని పరమానందను బెదిరించింది. తాను అడ్వకేట్ అని.. తనకు అన్ని సెక్షన్లు తెలుసంటూ దబాయింపులకు గురిచేసింది. బట్టలు చించుకుని రేప్ కేసు పెడతా అంటూ అల్లరి చేసింది. దీంతో బాధిత డ్రైవర్ పరమానంద చేసేదేమి లేక జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు సయిదా నయిామా సుల్తానా పై ఐపిసి సెక్షన్ 389 కింద కేసు నమోదు చేశారు. సుల్తానా మీద నగర వ్యాప్తంగా పలు స్టేషన్లలో 17 కేసులు ఉన్నట్టు గుర్తించారు. ఆమెను అరెస్టు చేసి విచారించారు. పలువురు అమాయకుల మీద కేసులు పెట్టినట్లు దర్యాప్తులో తేలిందని పోలీసులు వెల్లడించారు



**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

TIMES OF VARTHA (04-01-24)f_times of varha main (13-2).qxd 1/4/2024 6:06 AM Page 9



## జాక్ పాట్ కొడుతున్న ఏజెంట్లు!




డంకీ అంటే అమెరికా, ఇంగ్లాండ్, జర్మనీ, ఫ్రాన్స్, కెనడా లాంటి దేశాల్లో దొంగచాటుగా ప్రవేశించడం. ఈ దేశాలన్నీ ధనిక దేశాలు. అక్కడ ఏ చిన్న ఉద్యోగం చేసినా లక్షలు సంపాదించుకోవచ్చు.డంకీ అనే పదం గుజరాత్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ లాంటి రాష్ట్రాల్లో బాగా ప్రాచుర్యంలో ఉంది. దేశాలు దాటించే ఈ అక్రమ రవాణాపైనే తాజాగా బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ డంకీ అనే సినిమా తీశాడు. చాలా మంది భారతీయులు ధనిక ఫారిన్ దేశాలకు వెళ్లి ఉద్యోగం చేసుకొని బాగా డబ్బు సంపాదించాలనుకుంటారు. కానీ అక్కడికి వెళ్లాలంటే వీసా, ఇంగ్లీషు పరీక్షలు, ఇతర ప్రక్రియలు తప్పనిసరిగా పూర్తి చేయాలి. కానీ కొందరు ఈ ప్రక్రియ పూర్తిచేయలేక.. దొడ్డిదారిన ఈ ఫారిన్ దేశాలలో ప్రవేశిస్తారు. అయితే ఇది కూడా అనుకున్నంత సులువు కాదు. ఒక్క ఇంగ్లండ్ చేరుకోవడానికే భారత్ నుంచి పాకిస్తాన్, ఆ తరువాత ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, టర్కీ మీదుగా లండన్ చేరుస్తారు. వెళ్లే దారిలో అడవులు, నదులు కాలినడకన కూడా దాటాల్సి వస్తుంది. ఈ కఠిన ప్రయాణంలో ప్రతి ఏడాది ఎంతో మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. దేశాల సరిహద్దులు దాటించడానికి ముందుగా అక్రమ మానవ రవాణా ఏజెంట్లుంటారు. వారు ఒక మనిషిని అక్రమ మార్గంలో అమెరికా పంపించడానికి లక్షల్లో డబ్బు తీసుకుంటారు. ఈ ఏజెంట్లకు పలు దేశాలలో నెట్‌వర్క్ ఉంటుంది. డంకీ ద్వారా విదేశాలు వెళ్లడానికి గుజరాత్, పంజాబ్ లాంటి రాష్ట్రాలనుంచి అత్యధికంగా ప్రయత్నిస్తున్నారు. దీని కోసం ఉన్న ఇళ్లు, ఆస్తులు అమ్మేసి.. భారీగా అప్పు చేసి మరీ ఏజెంట్లకు డబ్బులిస్తున్నారు. తాజాగా డంకీ మార్గంలో అమెరికా వెళ్లడానికి ఏజెంట్లు ఒక్కో మనిషికి రూ.60 లక్షల నుంచి రూ.80 లక్షల వరకు తీసుకుంటున్నారు. గుజరాత్‌లో ఈ దందా జోరుగా సాగుతోంది. ఇటీవల ఇండియా నుంచి దుబాయ్, నికరాగువా బయలుదేరిన ఒక విమానం వారం రోజుల పాటు ఫ్రాన్స్ దేశంలో నిలిచిపోయింది. ఈ విమానంలో 260 మంది భారతీయులున్నారు. వీరిలో గుజరాత్‌కు చెందిన వారే 60 మంది ఉన్నారు. ఈ విమానం డిసెంబర్ 26న భారత్‌కు తిరిగివచ్చింది. విమానంలోని గుజరాతీలను విచారణ చేయగా.. వారు చెప్పింది విని పోలీసులు షాకయ్యారు. నికరాగువా మీదుగా అమెరికాలో అక్రమంగా చేయవేయడానికి స్థానిక ఏజెంట్లకు ఒక్కో గుజరాతీ రూ.60 నుంచి 80 లక్షల వరకు ఈ గుజరాతీలు చెల్లించినట్లు తేలింది. ఈ గుజరాతీలంతా 8 వ తరగతి నుంచి 12 తరగతి వరకు మాత్రమే చదువుకున్నారు.ఒక అమెరికా నివేదిక ప్రకారం.. 2023లో నికరాగువా నుంచి అక్రమంగా అమెరికాల ప్రవేశించడానికి 96,917 మంది భారతీయులు ప్రయత్నించారు.

## దూసుకొస్తున్న 'తండేల్'..




సినిమాల పరంగా వరుస ఫ్లాపుల్లో ఉన్న అక్కినేని నాగ చైతన్య రీసెంట్‌గా ధూత సిరీస్‌తో ఓటిటిలోకి ఎంట్రీ ఇచ్చి హిట్ కొట్టాడు. ఇదే జోష్‌ని కంటిన్యూ చేస్తూ ఇప్పుడు తండేల్‌గా జెట్ స్పీడ్‌లో దూసుకొస్తున్నాడు.కార్తికేయ 2తో పాన్ ఇండియా హిట్ కొట్టిన చందూ మొండేటి ఈసారి చైతన్యకు సాలిడ్ హిట్ ఇవ్వాలని భారీ ప్రాజెక్ట్ చేస్తున్నాడు. గతంలో చందు, చై కలిసి చేసిన ప్రేమమ్, సవ్యసాచి అనుకున్నంత రేంజ్‌లో ఆకట్టుకోలేకపోయాయి. అందుకే ఈసారి శ్రీకాకుళం నేపథ్యంలో సముద్రం బ్యాక్ డ్రాప్‌లో కొన్ని రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా 'తండేల్' సినిమా చేస్తున్నారు. చైతన్య కెరీర్లోనే హైయెస్ట్ బడ్జెట్‌తో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో సాయి పల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. దీంతో తండేల్ పై భారీ అంచనాలున్నాయి. ఇటీవలే షూటింగ్ మొదలు పెట్టిన ఈ సినిమా నుంచి నాగ చైతన్య ఫస్ట్ లుక్ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. రీసెంట్‌గా సముద్రం మధ్యలో తండేల్ షూటింగ్ అంటూ అప్డేట్ ఇచ్చారు. ఇదే స్పీడ్‌లో ఏ మాత్రం తగ్గకుండా ఇప్పుడు గ్లింప్స్‌కి సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. ఎసెన్స్ ఆఫ్ తండేల్‌ను జనవరి 5న సాయంత్రం 5 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. దీంతో తండేల్ కథ పై ఓ క్లారిటీ రానుంది. ఖచ్చితంగా ఈ సినిమాతో చైతన్య మాస్ ట్రీట్ ఇవ్వడం గ్యారెంటీ అని అక్కినేని అభిమానులు నమ్ముతున్నారు. ఈ మధ్య అక్కినేని హీరోలు రేసులో వెనకబడిపోయారు. అందుకే సంక్రాంతికి రానున్న నాగార్జున 'నా సామిరంగ', చైతన్య 'తండేల్' పై భారీ ఆశలు పెట్టుకున్నారు. ఈ సినిమాను 2 పిక్చర్స్ పతాకంపై బన్నీ వాసు నిర్మిస్తుండగా, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

## మిస్ పర్ఫెక్ట్



మిస్ పర్ఫెక్ట్‌డిస్నీ ప్లస్ హాట్ స్టార్ కొత్త ఏడాదిలో 'మిస్ పర్ఫెక్ట్' అనే మరో సరికొత్త సిరీస్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. మిస్ పర్ఫెక్ట్ ఎంత పర్ఫెక్ట్‌గా వర్క్ చేసింది?, చేయించింది అనేది ఈ వెబ్ సిరీస్‌లో హిలేరియస్‌గా చూపించబోతున్నారు దర్శకుడు విశ్వక్ ఖండేరావ్. లావణ్య త్రిపాఠీ, అభిజీత్ దుద్దాల, అభిజ్ఞ ఉతలూరు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ వెబ్ సిరీస్‌ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. ఈ సిరీస్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మంగళవారం రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా లావణ్య త్రిపాఠీ స్పందిస్తూ, 'న్యూ ఇయర్‌ను పర్ఫెక్ట్‌గా మొదలు పెట్టబోతున్నాం అంటూ ట్వీట్ చేసింది. 'ఇదొక యూనిక్ స్టోరీ. మన జీవితాల్లో అనుకోకుండా ఏర్పర్చుకునే కొన్ని కనెక్షన్స్ ఎలాంటి మలుపులు తీసుకుంటాయి అనే కథతో ఎంటర్‌టైనింగ్ లవ్‌స్టోరీగా దీన్ని రూపొందించాం. అన్ని వర్గాల ఆడియెన్స్ ఈ సిరీస్‌తో కనెక్ట్ అవుతారు. త్వరలోనే డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో ప్రసారం అవుతుంది' అని నిర్మాత సుప్రియ చెప్పారు.

# 2024లోనూ నాని పర్ఫెక్ట్ ప్లానింగ్



2024లోనూ పర్ఫెక్ట్ ప్లానింగ్ తో నాని ఎవరెలా ఉన్నా నా పని నేను చేసుకుంటా అనే హీరో నాని. హిట్టు ఫ్లాపులతో ఈయనకు పనిలేదు.. వరస లు చేసామా లేదా అనేది మాత్రమే చూస్తుంటారు న్యాచురల్ స్టార్. దానికితోడు 2023 మాంచి బూస్టప్ ఇవ్వడంతో 2024ను మరింత గ్రాండ్‌గా ప్లాన్ చేస్తున్నారీయన. మరింతకీ న్యూ ఇయర్‌లో నాని ప్లానింగ్ ఏంటి..? ఈ ఏడాది ఎన్ని లతో రాబోతున్నారు..? 2017 తర్వాత నానికి అంత బాగా కలిసొచ్చి ంది గతేడాదే. 2023 మొదట్లో దసరా.. చివర్లో హాయ్ నాన్నతో మాస్ క్లాస్ విజయా ల ం



అందుకున్నారు నాని. ఎవరెలా ఉన్నా నా పని నేను చేసుకుంటా అనే హీరో నాని. హిట్టు ఫ్లాపులతో ఈయనకు పనిలేదు.. వరస లు చేసామా లేదా అనేది మాత్రమే చూస్తుంటారు న్యాచురల్ స్టార్. దానికితోడు 2023 మాంచి బూస్టప్ ఇవ్వడంతో 2024ను మరింత గ్రాండ్‌గా ప్లాన్ చేస్తున్నారీయన. 2017 తర్వాత నానికి అంత బాగా కలిసొచ్చింది గతేడాదే. 2023 మొదట్లో దసరా.. చివర్లో హాయ్ నాన్నతో మాస్ క్లాస్ విజయాలు అందుకున్నారు నాని. ఈ రెండు లు కలిపి దాదాపు 170 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసాయి. దసరాకు 65 కోట్ల షేర్ వస్తే.. హాయ్ నాన్న దాదాపు 40 కోట్ల వరకు వసూలు చేసింది. ఇదే దూకుడు 2024లోనూ కొనసాగించాలని చూస్తున్నారు నాని. నాని ప్రస్తుతం వివేక్ ఆత్రేయ తెరకెక్కిస్తున్న సరిపోదా శనివారం తో బిజీగా ఉన్నారు. ఈ చిత్ర షూటింగ్‌ను మార్చ్‌లోపు పూర్తి చేసి సమ్మర్ రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నారు. అంటే సుందరానికి ఫ్లాప్ అయినా వివేక్‌పై నమ్మకంతో మరో ఛాన్స్ ఇచ్చారు నాని. సరిపోదా శనివారం పూర్తిగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తుంది. ఇందులో గ్యాంగ్ లీడర్ ఫేమ్ ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. సరిపోదా శనివారం పూర్తి కాగానే హిట్ 3ని లైన్‌లోకి తీసుకురానున్నారు నాని. దీనికి ఆయనే నిర్మాత. 2024లోనే హిట్ 3 ఉంటుందని దర్శకుడు శైలేష్ కొలను కూడా కన్ఫర్మ్ చేసారు. అన్నీ కుదిర్తే హిట్ 3తో పాటు మరో ను 2024లో విడుదల చేయాలనేది నాని ప్లాన్. 2017లో ఇలాగే 3 లతో వచ్చి హిట్స్ కొట్టారు న్యాచురల్ స్టార్. మరి మరోసారి ఇదే మ్యాజిక్ రిపీట్ చేస్తారా లేదా అనేది చూడాలిక.

# దేవర కోసం ఓ ప్రపంచాన్ని సృష్టిస్తున్న కొరటాల

### దేవర కోసం ఆ ప్రపంచాన్ని సృష్టిస్తున్న కొరటాల శివ

దేవరతో పదేళ్లు వెనక్కి వెళ్తున్నారు కొరటాల శివ. అప్పట్లో మిర్చి కు ఎంత కష్టపడ్డారో తెలియదు కానీ.. దానికి రెండింతలు దేవరపై ఫోకస్ చేస్తున్నారు ఈ దర్శకుడు. ఒక్క ఫ్లాప్‌తోనే కొరటాలలో ఈ రేంజ్ కసి ఎందుకు పెరిగింది..? ఆచార్య ఫలితం ఈయన్ని అంతగా డిస్టర్బ్ చేసిందా లేదంటే ఇంకా ఏదైనా కారణాలున్నాయా..? అసలు దేవర ఎలా వస్తుంది..? ఇవన్నీ ఎక్స్‌క్లూజివ్ స్టోరీలో చూసేద్దామా.. ఈ పాటలాగే దేవర కూడా అదిరిపోవాలని అహర్నిషలు కష్టపడుతున్నారు కొరటాల శివ. దేవరతో పదేళ్లు వెనక్కి వెళ్తున్నారు కొరటాల శివ. అప్పట్లో మిర్చి కు ఎంత కష్టపడ్డారో తెలియదు కానీ.. దానికి రెండింతలు దేవరపై ఫోకస్ చేస్తున్నారు ఈ దర్శకుడు. ఈ పాటలాగే దేవర కూడా అదిరిపోవాలని అహర్నిషలు కష్టపడుతున్నారు కొరటాల శివ. ఒక్క ముక్కలో చెప్పాలంటే.. తన తొలి మిర్చి కోసం ఎంత కష్టపడ్డారో తెలియదు కానీ దానికంటే రెండింతలు ఎక్కువగా దీనికోసం ప్రాణం పెడుతున్నారీయన. ఆచార్య ఫలితం ఈయన్ని అంతగా డిస్టర్బ్ చేసింది.. అలాంటి డిజాస్టర్ తర్వాత తనను నమ్మిన తారక్‌కు బ్లాక్‌బస్టర్ ఇవ్వాలని ఏడాదిన్నరగా చెమటోడుస్తున్నారు కొరటాల. కేవలం స్క్రిప్ట్ కోసమే ఆర్నెళ్లు వర్క్ చేసిన కొరటాల.. ప్రీ ప్రొడక్షన్ కోసం మరో ఆర్నెళ్లు తీసుకున్నారు. అన్నీ కుదిరాకే దేవర సెట్స్‌పైకి వచ్చింది. హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న దేవర కోసం హాలీవుడ్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కెమెరా అయిన అలెక్స్ %యాఖీ%, అర్రీ సిగ్నేచర్ ప్రైమ్ లెన్స్ వాడుతున్నారు కొరటాల. ఈ యాక్షన్ సీక్వెన్స్‌లు ఇండియన్ స్క్రీన్‌పై నెవర్ బిఫోర్ అన్నట్లు చిత్రీకరిస్తున్నారు. సముద్రం నేపథ్యంలో తెరకెక్కుతున్న కావడంతో విజువల్ ఎఫెక్ట్స్ భారీగానే ఉండబోతున్నాయి. పైగా ఇది రెండు భాగాలుగా రాబోతుంది. క్లైమాక్స్‌లో పార్ట్ 2కి సంబంధించిన లీడ్ ఇవ్వనున్నారు కొరటాల. జాన్వీ ఈ తోనే పరిచయం అవుతున్నారు. దేవరతో హిట్ కొట్టి.. ఆచార్య గాయానికి మందేయాలని చూస్తున్నారు కొరటాల. అందుకే అన్నీ దగ్గరుండి చూసుకుంటున్నారు. తాజాగా విడుదలైన ఫస్ట్ లుక్ ఆకట్టుకుంటుంది. చుట్టూ సముద్రం, మధ్యలో పడవ, సముద్రాన్ని ఏలడానికి వచ్చే దేవరలా రాజసంగా నిలబడిన జూనియర్ ఎన్టీఆర్ అన్నీ అదిరిపోయాయి. జనవరి 8న ఈ చిత్ర టీజర్ విడుదల కానుంది. సైఫ్ అలీ ఖాన్ ఇందులో విలన్‌గా నటిస్తున్నారు. అనిరుధ్ సంగీతం దేవరకు ప్రధానాకర్షణ. ఎప్రిల్ 5న దేవర మొదటి భాగం విడుదల కానుంది.




## జనవరి 5న అయలాన్ ట్రైలర్




సంక్రాంతి సీజన్ ని టార్గెట్ చేస్తూ ఇప్పటికే తెలుగులో చాలా మంది స్టార్ హీరోలు తమ సినిమాలని రిలీజ్ రేస్ లో నిలబెట్టారు. వీటికే థియేటర్స్ దొరుకుతాయో లేదో అనుకుంటూ ఉంటే తమిళ డబ్బింగ్ సినిమాలు కూడా విడుదల కానున్నాయి. ఇందులో హీరో శివ కార్తికేయన్ నటించిన 'అయలాన్' కూడా ఉంది. దీపావళి పండగ గిఫ్ట్ గా నవంబర్ 10న రిలీజ్ కావాల్సిన అయలాన్ సినిమా 2024 సంక్రాంతికి వాయిదా పడింది. విజువల్ ఎఫెక్ట్స్ డిలే అవుతుండడంతో మేకర్స్ వాయిదా నిర్ణయాన్ని తీసుకున్నారు. సంక్రాంతి బర్త్ కన్ఫర్మ్ చేసుకున్న అయలాన్ సినిమా ప్రమోషన్స్ ని స్టార్ట్ చేసి ఇప్పటికే టీజర్, సాంగ్స్ ని రిలీజ్ చేసారు. హై టెక్నీకల్ వాల్యూస్ తో కోలీవుడ్ లో గేమ్ ఛేంజర్ గా అయలాన్ రూపొందుతుంది అనే విషయాన్ని ఆడియన్స్ లోకి ఎక్కువగా తీసుకోని వెళ్తున్నారు మేకర్స్. రిలీజ్ డేట్ దగ్గర పడుతూ ఉండడంతో అయలాన్ ట్రైలర్ ని రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేసారు మేకర్స్. ఈ ట్రైలర్ ని జనవరి 5న రిలీజ్ చేస్తున్నట్టుగా చిత్ర యూనిట్ అనౌన్స్ చేశారు. ట్రైలర్ కోసం చాలా రోజులుగా వెయిట్ చేస్తున్న శివ కార్తికేయన్ ఫ్యాన్స్ ఇప్పటినుంచే సోషల్ మీడియాలో అయలాన్ ట్యాగ్ ని ట్రెండ్ చేసే పనిలో ఉన్నారు. సైన్స్ ఫిక్షన్ డ్రామాగా రూపొందిన ఈ మూవీని రవికుమార్ డైరెక్ట్ చేశాడు. రెహమాన్ మ్యూజిక్, భారి విజువల్ ఎఫెక్ట్స్%ొ% ఈ రెండు ఎలిమెంట్స్ అయలాన్ సినిమాని అవుట్ స్టాండింగ్ ప్రాజెక్ట్ గా నిలబెడతాయని కోలీవుడ్ వర్గాలు మాట్లాడుకుంటున్నాయి. శివ కార్తికేయన్ మార్కెట్ కన్నా ఎక్కువ బడ్జెట్ తో అయలాన్ సినిమాని నిర్మిస్తున్నారు, దీంతో అగ్రెసివ్ గా ప్రమోషన్స్ చేయాల్సి వస్తుంది. మరి శివ కార్తికేయన్ ఎంతవరకు ఈ మూవీని ఆడియన్స్ లోకి తీసుకోని వెళ్తాడు? పాన్ ఇండియా మార్కెట్ ని టార్గెట్ చేస్తాడా లేక సౌత్ కి మాత్రమే పరిమితం అవుతాడా అనేది చూడాలి.

## ఓటీటీ లోకి వచ్చేస్తున్న యానిమల్ మూవీ..?




బాలీవుడ్ స్టార్ హీరో రణ్ బీర్ కపూర్, అర్జున్ రెడ్డి ఫేమ్ సందీప్ రెడ్డి వంగ కాంబో లో వచ్చిన యానిమల్ మూవీ గత ఏడాది డిసెంబర్ 1 న విడుదల అయి బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. సందీప్ అర్జున్ రెడ్డి సినిమా తో ఓవర్ నైట్ స్టార్ డైరెక్టర్ గా మారిపోయాడు.ఆతర్వాత ఇదే సినిమాను బాలీవుడ్ లో తెరకెక్కించి మరో సారి బ్లాక్ బస్టర్ హిట్ ను అందుకున్నాడు. ఇక ఇప్పుడు యానిమల్ సినిమా తో సంచలన హిట్ ను అందుకున్నాడు.బాలీవుడ్ హీరో రణబీర్ కపూర్, రష్మిక మందన్న కలిసి నటించిన ఈ సినిమాకు తెలుగు, హిందీలో మంచి రెస్పాన్స్ వచ్చింది.ఇక ఈ ఇప్పుడు ఓటీటీ లోకి ఎప్పుడు వస్తుందా అనే విషయం పై ఆసక్తి నెలకొంది. యానిమల్ మూవీ ఇప్పటికి కూడా కొన్ని చోట్ల స్క్రీనింగ్ అవుతుంది. అయితే ఈ ఓటీటీ రిలీజ్ పై ఇప్పటికే చాలా రూమర్స్ వచ్చాయి. జనవరి 26న స్ట్రీమింగ్ అవుతుందంటూ ఆ మధ్య ప్రచారం జరిగింది . అయితే ఈ ఇప్పుడు అనుకున్న దాని కంటే ముందుగానే ఓటీటీ లోకి వస్తుందని తెలుస్తోంది.యానిమల్ ఓటీటీ రైట్స్ భారీ ధరకు అమ్ముడయ్యాయి. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ సంస్థ భారీ రేటుకు దక్కించుకుంది. ఇక యానిమల్ సినిమా ను జనవరి 15న సంక్రాంతి సందర్భంగా ఓటీటీ లో స్ట్రీమింగ్ చేయనున్నారని సమాచారం.త్వరలోనే దీని పై అధికారిక ప్రకటన కూడా రానున్నట్లు తెలుస్తుంది.. యానిమల్ సినిమా లో బాబీ డియోల్ విలన్ గా నటించాడు. అలాగే అనిల్ కపూర్ కీలక పాత్రలో నటించి మెప్పించారు. ఈ సినిమాలో మరో హీరోయిన్ గా నటించిన తృప్తి డిమ్రి బాగా పాపులర్ అయింది.ఈ సినిమా ప్రపంచవ్యాప్తం గా భారీ కలెక్షన్స్ వసూల్ చేసింది. మరి ఓటీటీ లో ఎలాంటి రికార్డ్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
01-01-2024


# నిప్పులు కురిపించిన సిరాజ్, బుమ్రా





### 55 పరుగులకే సౌతాఫ్రికా ఆలౌట్

### 6 వికెట్లు తీసిన సిరాజ్

రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 55 పరుగులకు ఆలౌటైంది. భారత్‌పై అత్యల్ప స్కోరుకే ఆ జట్టు పెవిలియన్ చేరింది. కేప్ టౌన్‌లోని న్యూలాండ్స్ స్టేడియంలో దక్షిణాఫ్రికా కేవలం 23.2 ఓవర్లు మాత్రమే బ్యాటింగ్ చేయగలిగింది. భారత్‌కు చెందిన ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ 6 వికెట్లతో సత్తా చాటాడు. దక్షిణాఫ్రికా తరపున కైల్ వేరియన్ 15, డేవిడ్ బెడింగ్‌హామ్ 12 పరుగులు చేశారు. మిగతా బ్యాట్స్‌మెన్ 6 పరుగుల స్కోరును కూడా దాటలేకపోయారు. భారత్ తరపున జస్ప్రీత్ బుమ్రా, ముఖేష్ కుమార్ తలో 2 వికెట్లు తీశారు. రోహిత్ శర్మ కెప్టెన్సీలో, మహ్మద్ సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేసి ఆరు వికెట్లు తీసి ఆతిథ్య జట్టును తీవ్రంగా దెబ్బకొట్టాడు. సిరాజ్ ఐదు వికెట్లు పూర్తి చేసే సరికి కేవలం 9 పరుగులు మాత్రమే చేశాడు. సిరాజ్ కేవలం 15 పరుగులిచ్చి 6 వికెట్లు తీయగా, దక్షిణాఫ్రికా జట్టు అన్ని వికెట్లు కోల్పోయి 55 పరుగులు మాత్రమే చేయగలిగింది. జస్ప్రీత్ బుమ్రా, ముఖేష్ కుమార్ తలో రెండు వికెట్లు తీశారు. తొలి సెషన్‌లోనే 6 వికెట్లు తీసిన తొలి భారత బౌలర్‌గా రికార్డు సిరాజ్ మొదట ఐడెన్ మార్క్రామ్ (2)ని ఔట్ చేశాడు. ఆ తర్వాత వికెట్ల వర్షం కురిసింది. మియా భాయ్ కిల్లర్ బౌలింగ్ ముందు సౌతాఫ్రికా కెప్టెన్ డీన్ ఎల్గర్ (2), టోనీ డి జార్జి (2), డేవిడ్ బెడింగ్‌హామ్ (12), మార్కో యానెసన్ (0)లను అవుట్ చేయడం ద్వారా ఐదు వికెట్ల పతకాన్ని పూర్తి చేశాడు. దీని తరువాత, కైల్ వారెన్ ఆరో బాధితుడు అయ్యాడు. 15 పరుగులు చేసిన తర్వాత అతను ఔటయ్యాడు. దీంతో భారత్ తరపున తొలి సెషన్‌లోనే 6 వికెట్లు తీసిన తొలి భారత బౌలర్‌గా సిరాజ్ నిలిచాడు. సిరాజ్ అవుట్‌స్వింగర్‌ను మార్క్రమ్ కొట్టాడు. స్లిప్‌లోకి డైవ్ చేస్తూ యశస్వి జైస్వాల్ అద్భుత క్యాచ్ పట్టాడు. మార్క్రమ్ 10 బంతుల్లో 2 పరుగులు చేశాడు. సిరాజ్ వేసిన 134 కి.మీ షార్ట్ లెంగ్త్ బాల్ ఆఫ్ స్టంప్ బయట బాగానే ఉంది. ఎల్గర్ షాట్ ఆడాడు. బంతి బ్యాట్ లోపలి అంచుని తీసుకుని స్టంప్స్‌లోకి ప్రవేశించింది. 15 బంతుల్లో 4 పరుగులు చేసి ఔటయ్యాడు. సిరాజ్ నుంచి మరో స్లో బాల్. గంటకు 135 కి.మీ వేగంతో ప్రయాణిస్తున్న బంతికి డి జార్జి చిక్కుకున్నాడు. అతను బంతిని పుష్ చేయాలనుకున్నాడు, కానీ బంతి లోపలి అంచుని తీసుకొని కేఎల్ రాహుల్ వద్దకు చేరుకుంది. 17 బంతుల్లో 2 పరుగులు చేసి జార్జి ఔటయ్యాడు. బెడింగ్‌హామ్ సిరాజ్‌కి నాల్గవ బాధితుడు అయ్యాడు. ఇక్కడ కూడా యశస్వి జైస్వాల్ అద్భుతమైన క్యాచ్ పట్టాడు. 17 బంతుల్లో 2 ఫోర్ల సాయంతో 12 పరుగులు చేసి ఔటయ్యాడు. మార్కో జాన్సన్ సిరాజ్ 5వ బాధితుడు అయ్యాడు. అతను ఖాతా తెరవలేకపోయాడు, అయితే అతని అద్భుతమైన క్యాచ్‌ను వికెట్ వెనుక కేఎల్ రాహుల్ క్యాచ్ పట్టాడు.ఆఫ్ స్టంప్ వెలుపలికి వెళుతున్న బంతికి సిరాజ్ విరెన్‌ను ఔట్ చేశాడు. 30 బంతుల్లో 15 పరుగులు చేసి ఔటయ్యాడు.



## టాప్ 10లో కింగ్ కోహ్లి..

### 4 స్థానాలు దిగజారిన రోహిత్



కాగా, టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి నాలుగు స్థానాలు ఎగబాకి 761 రేటింగ్‌తో నేరుగా తొమ్మిదో స్థానానికి చేరుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో విరాట్ కోహ్లి 64 బంతుల్లో 38, రెండో ఇన్నింగ్స్‌లో 82 బంతుల్లో 76 పరుగులు చేశాడు. కాబట్టి ర్యాంకింగ్‌లో ప్రయోజనం పొందాడు. అయితే, కారు ప్రమాదంలో గాయపడి ఏడాదికి పైగా జట్టుకు దూరమైన భారత వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ ఇప్పటికీ 12వ స్థానంలో కొనసాగుతున్నాడు. ప్రస్తుతం భారత్ దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్ ఆడుతోంది. తొలి టెస్టులో ఘోర పరాజయాన్ని చవిచూసిన రోహిత్ సేన 2వ టెస్టులో భారీ పునరాగమనం చేసింది. అయితే, అంతకుముందు ఐసీసీ కొత్త టెస్టు ర్యాంకింగ్స్ విడుదల చేసి మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లికి పదోన్నతి కల్పిస్తే.. కెప్టెన్ రోహిత్ శర్మకు భారీ షాక్ అందించింది. ఐసీసీ తాజా టెస్టు ర్యాంకింగ్స్‌లో న్యూజిలాండ్ ఆటగాడు కేన్ విలియమ్సన్ 864 రేటింగ్‌తో ప్రస్తుతం నంబర్‌వన్‌గా కొనసాగుతున్నాడు. ఇంగ్లండ్‌కు చెందిన జో రూట్ 859 రేటింగ్‌తో రెండో స్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్ స్మిత్ 820 రేటింగ్‌తో మూడో స్థానంలో ఉన్నాడు. అంటే మొదటి మూడు స్థానాల్లో చెప్పుకోదగ్గ మార్పు లేదు. ఆ తర్వాత, న్యూజిలాండ్‌కు చెందిన డారిల్ మిచెల్ 786 రేటింగ్‌తో మూడు స్థానాలు ఎగబాకి నాలుగో స్థానానికి చేరుకున్నాడు. ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ ఉస్మాన్ ఖవాజా 785 రేటింగ్‌తో ఒక స్థానం దిగజారి ఐదో స్థానానికి చేరుకున్నాడు. పాకిస్థాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజం కూడా ఒక స్థానం దిగజారి 782 రేటింగ్‌తో 6వ స్థానంలో నిలిచాడు.ఆస్ట్రేలియాకు చెందిన మార్నస్ లాబుస్‌చాగ్నే 777 రేటింగ్‌తో ఏడో స్థానానికి ఎగబాకగా, ఇంగ్లండ్‌కు చెందిన హ్యారీ బ్రూక్ 773 రేటింగ్‌తో ఎనిమిదో స్థానంలో నిలిచాడు.కాగా, టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి నాలుగు స్థానాలు ఎగబాకి 761 రేటింగ్‌తో నేరుగా తొమ్మిదో స్థానానికి చేరుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో విరాట్ కోహ్లి 64 బంతుల్లో 38, రెండో ఇన్నింగ్స్‌లో 82 బంతుల్లో 76 పరుగులు చేశాడు. కాబట్టి ర్యాంకింగ్‌లో ప్రయోజనం పొందాడు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ నాలుగు స్థానాలు కోల్పోయాడు. గతంలో టాప్ 10లో ఉన్న హిట్‌మ్యాన్.. ఇప్పుడు నేరుగా 14వ స్థానానికి పడిపోయాడు. ప్రస్తుతం రోహిత్ రేటింగ్ 719 పాయింట్లుగా నిలిచింది.అయితే, కారు ప్రమాదంలో గాయపడి ఏడాదికి పైగా జట్టుకు దూరమైన భారత వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ ఇప్పటికీ 12వ స్థానంలో కొనసాగుతున్నాడు. ప్రస్తుతం అతని రేటింగ్ 735 పాయింట్లుగా నిలిచింది.

## తేలిపోనున్న కోహ్లి, రోహిత్ టీ20 భవితవ్యం..!

టీ20 ప్రపంచకప్-2024 ఆరంభానికి ముందు భారత్ జట్టుకు కేవలం మూడే మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. సొంతగడ్డపై అఫ్గానిస్తాన్‌తో జనవరి 11 నుంచి ఇందుకు సంబంధించిన సిరీస్ స్టార్ట్ కానుంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. స్టార్ బ్యాటర్లు కెప్టెన్ రోహిత్ శర్మ, రన్‌మెషీన్ విరాట్ కోహ్లిల అంతర్జాతీయ టీ20 భవితవ్యంపై వారిద్దరితో కూలంకషంగా చర్చించేందుకు రెడీ అవుతున్నాడు. అఫ్గాన్ తో సిరీస్‌కు వీరు అందుబాటులో ఉంటారా? లేదా? అన్న విషయంపై క్లారిటీ తీసుకునేందుకు అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ చూస్తుంది. కాగా, ఈ మెగా టోర్నీకి ముందు జరుగనున్న ఈ సిరీస్‌కు టీమ్ ను ప్రకటించే అంశంపై హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్‌తోనూ బీసీసీఐ సెలక్షన్ కమిటీ చర్చించనుంది. కాగా టీ20 ప్రపంచకప్-2022 తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఇప్పటి వరకు ఒక్క అంతర్జాతీయ టీ20 మ్యాచ్ కూడా ఆడలేదు.. ఈ నేపథ్యంలో ఈ సంవత్సరం జరిగే వరల్డ్‌కప్-2024 ఆడతారా లేదా అన్న అంశంపై సందిగ్ధత కొనసాగుతుంది. ఐపీఎల్ రూపంలో పొట్టి ఫార్మాట్లో వీరు ఫామ్‌లోనే ఉన్నప్పటికి.. 2024 సీజన్ తర్వాత భారత టీ20 జట్టుతో చేరతారా? లేదంటే అంతకంటే ముందే అఫ్గనిస్తాన్‌తో సిరీస్‌కు అందుబాటులోకి వస్తారా? అనేది ప్రస్తుతం చర్చనీయాంశమైంది. అయితే, ఇప్పటికే టీ20కి కెప్టెన్ గా ఉన్న హార్దిక్ పాండ్యా, వైస్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫిట్‌నెస్ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. వరల్డ్‌కప్‌కు ఆఖరి సన్నాహకంగా భావిస్తున్న అఫ్గాన్‌తో సిరీస్ వరకు వీరిద్దరు గాయాల బారి నుంచి కోలుకోకపోతే టీమ్ ను ముందుకు నడిపించేది ఎవరనే దానిపై అజిత్ అగార్కర్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలతో తాజాగా చర్చలు జరపబోతుంది.

## డబ్ల్యూటీసీలో చరిత్ర సృష్టించిన పాట్ కమిన్స్

సిడ్నీ వేదికగా జరుగుతున్న మూడో టెస్టులో పాకిస్థాన్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుని 313 పరుగులకు ఆలౌటైంది. మహ్మద్ రిజ్వాన్ 88 పరుగులు, అమీర్ జమాల్ 9 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 82 పరుగులు చేశాడు. అలాగే, అఘా సల్మాన్ 8 ఫోర్లతో 53 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా తరపున కెప్టెన్ పాట్ కమిన్స్ 5 వికెట్లతో సత్తా చాటాడు. ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ సరికొత్త ప్రపంచ రికార్డు సృష్టించాడు. తన సహచరుడు నాథన్ లియాన్ వికెట్ల రికార్డును కూడా అతడు అధిగమించడం విశేషం. సిడ్నీలో పాకిస్థాన్‌తో జరుగుతున్న 3వ టెస్టు మ్యాచ్‌లో పాట్ కమిన్స్ 57 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. ఈ ఐదు వికెట్లతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఇంతకు ముందు ఈ ప్రపంచ రికార్డు ఆస్ట్రేలియా స్పిన్నర్ నాథన్ లియాన్ పేరిట ఉండేది. లియాన్ 69 టెస్టు ఇన్నింగ్స్‌ల ద్వారా మొత్తం 162 వికెట్లు పడగొట్టాడు. దీని ద్వారా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. పాట్ కమిన్స్ 69 టెస్టు ఇన్నింగ్స్‌లలో మొత్తం 163 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. దీంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నాడు. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన ఆటగాడిగా రవిచంద్రన్ అశ్విన్ రికార్డు సృష్టించాడు. 57 టెస్టు ఇన్నింగ్స్‌ల్లో మొత్తం 148 వికెట్లు తీసిన అశ్విన్.. డబ్ల్యూటీసీ వికెట్ టేకర్ జాబితాలో 3వ స్థానంలో ఉన్నాడు.ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ జట్టు.. పాట్ కమిన్స్ భీకర ధాటికి తడబడింది. 18 ఓవర్లు బౌలింగ్ చేసిన కమిన్స్ 61 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. దీంతో పాక్ తొలి ఇన్నింగ్స్‌లో 313 పరుగులకు ఆలౌటైంది.



## విరాట్‌కే మళ్లీ ఆర్సీబీ పగ్గాలు!!



ఐపీఎల్‌లో ది మోస్ట్ పాపులర్ టీం అంటే ఠక్కున గుర్తుకు వచ్చే పేరు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు. ఇప్పటివరకు ఒకసారి కూడా టైటిల్ గెల్చుకోకున్నా ఆర్సీబీకి ఫ్యాన్ ఫాలోయింగ్ బాగా ఉంది. అయితే అభిమానుల అంచనాలు అందుకోవడంలో మాత్రం బెంగళూరు జట్టు తరచూ విఫలమవుతోంది. దీంతో గత 16 సీజన్లుగా ఐపీఎల్ ట్రోఫీని అందుకోవాలన్న కల కలగానే ఉండిపోతుంది. ముఖ్యంగా గత సీజన్‌లో 14 మ్యాచ్‌లు ఆడగా 7 మ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించింది. దీంతో మరోసారి కెప్టెన్సీపై అనుమానాలు వచ్చాయి. ఎందుకంటే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు హోమ్ గ్రౌండ్‌లో ఆడిన 7 మ్యాచ్‌ల్లో 4 ఓడిపోయింది. ఫలితంగా 2019 తర్వాత తొలిసారిగా ఆర్సీబీ జట్టు లీగ్ దశలోనే నిష్క్రమించింది. దీంతో ఈ ఐపీఎల్‌లో ఫాఫ్ డుప్లెసిస్ సారథ్యంలో ఆర్సీబీ బరిలోకి దిగుతుందా అన్న అనుమానాలు ఇప్పుడు వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే గత రెండు సీజన్లలో డుప్లెసిస్ జట్టుకు నాయకత్వం వహించాడు. ఫాఫ్ నేతృత్వంలో మొత్తం 27 మ్యాచ్‌లు ఆడగా, 14 మ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించింది. అంటే డుప్లెసిస్ సారథ్యంలో ఆర్సీబీ 13 మ్యాచుల్లో ఓడిపోయింది. డుప్లెసిస్ గైర్హాజరీలో విరాట్ కోహ్లి గత సీజన్‌లో మూడు మ్యాచ్‌ల్లో ఆర్సీబీ జట్టుకు నాయకత్వం వహించాడు. అతను తన దూకుడైన కెప్టెన్సీతో అందరి దృష్టిని ఆకర్షించాడు. దీంతో ఆర్సీబీ ఫ్రాంచైజీ మళ్లీ కోహ్లికి కెప్టెన్సీ ఇస్తుందా అనే చర్చ మొదలైంది.గతంలో కెప్టెన్సీ భారం కారణంగా విరాట్ కోహ్లి జట్టు సారథ్యం నుండి తప్పుకున్నాడు. ఆ సమయంలో అటు భారత జట్టును, ఆర్సీబీని నడిపించడం విరాట్ కు భారంగా మారింది. అందుకే లీగ్ క్రికెట్ నాయకత్వ బాధ్యతల నుంచి తప్పుకుంటానని కోహ్లి చెప్పాడు. ఇదిలా ఉంటే విరాట్ కోహ్లి ఇప్పుడు కేవలం ఆటగాడిగా మాత్రమే ఉన్నాడు. టీమిండియా మూడు జట్ల కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. ఫాఫ్ డుప్లెసిస్ వరుసగా రెండు సీజన్లలో జట్టును నడిపించినా.. ఆశించిన ప్రదర్శన రాలేదు. విరాట్ కోహ్లి నాయకత్వంలో 3 సార్లు ప్లే ఆఫ్స్‌లోకి ప్రవేశించగా, ఒకసారి ఫైనల్ ఆడింది. 39 ఏళ్ల ఫాఫ్ డుప్లెసిస్ రిటైర్మెంట్ కు దగ్గరలో ఉన్నారు. ఇన్ని కారణాల వల్ల ఈ ఐపీఎల్‌లో మళ్లీ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీకి విరాట్ కోహ్లి కెప్టెన్సీ వహించినా ఆశ్చర్యపోనవసరం లేదు.

## ఇరాన్‌లో జంట పేలుళ్లు

### వంద మందికిపైగా దుర్మరణం

### వందలాది మందికి తీవ్రగాయాలు

### ఉగ్రవాద చర్యగా నిర్ధారణ ..దర్యాప్తు

**టెహ్రాన్ :** ఇరాన్‌లో బుధవారం జరిగిన జంటపేలుళ్లలో వంద మందికి పైగా దుర్మరణం చెందారు. దేశంలోని ఆగ్నేయ ప్రాంత నగరం కెర్మాన్‌లో ఈ వరుస పేలుళ్లు రక్తపాతానికి దారితీశాయి. ఇక్కడ ఖననవాటికలో జనరల్ ఖాసీం సులేమానీ సంస్మరణ కార్యక్రమం దశలో ఈ పేలుళ్లు జరిగాయి. ఇవి ఉగ్రవాద చర్యలని అధికారులు తెలిపారు. దాదాపు 103 మంది వరకూ చనిపోయినట్లు, వంద మంది వరకూ గాయపడినట్లు అధికారులు తెలిపారు. 2020లో అమెరికా డ్రోన్ల దాడిలో ఇరాన్ సైనికాధికారి మృతి చెందారు. ప్రతి ఏటా ఇక్కడ ఆయన సంస్మరణలో జనం హాజరవుతూ ఉంటారు. ఈ క్రమంలోనే ఉగ్రవాదులు దొంగదెబ్బకు దిగి ఉంటారని అధికారులు తెలిపారు. ఖననవాటికకు వెళ్లే దారిలో ఉగ్రవాదులు రెండు మందుపాతరలను అమర్చి, అదును చూసుకుని వీటిని రిమోట్ కంట్రోలు ద్వారా పేల్చివేశారని నిర్ధారణ అయింది. జనం ఈ సైనిక కమాండర్‌కు నివాళులు అర్పిస్తున్నప్పుడే పేలుళ్లు జరిగాయి. దీనితో ఇక్కడ భీతావహక పరిస్థితి నెలకొంది. ఘటన గురించి ఇరానీ అధికారిక వార్తా సంస్థ ఇర్నా పలు కథనాలతో వార్తలు వెలువరించింది.

పరిస్థితి గురించి ఇరాన్ అత్యయిక సేవల విభాగం ప్రతినిధి బాబక్ యెకతపరాస్త్ వివరణ ఇచ్చారు. పేలుళ్లలో 73 మంది వరకూ చనిపోయారని, 170 మంది గాయపడ్డారని తెలిపారు. అయితే టీవీలలో కనీసం వంద అంతకు మించి బలి అయినట్లు వార్తలు వెలువడ్డాయి. ఘటనకు బాధ్యత వహిస్తూ ఏ సంస్థ కూడా ప్రకటనలు వెలువరించలేదు. ఖనన వాటిక చుట్టుపక్కల ప్రాంతం అంతా చెల్లాచెదురుగా మృతదేహాలు పడి ఉన్నాయి. ఈ ప్రాంతం నుంచి జనం బయటకు పరుగులు తీశారు. ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున భద్రతా చర్యలు చేపట్టినా , భారీ స్థాయిలో విపరీత శబ్దాలతో పేలుళ్లు జరిగాయని , ఘటనపై దర్యాప్తు జరుగుతోందని ఈ ప్రాంతపు స్థానిక అధికారి రెజా ఫల్లా తెలిపారు. ఖాసీం ఇరాన్‌కు చెందిన సునిశిత ఖ్వాడ్ బలగాలచీఫ్ కమాండర్‌గా వ్యవహరించారు. విదేశాలలో ప్రత్యేకించి అమెరికాలో ఆయన ఆధ్వర్యంలోనే వేగు చర్యలు ఆయన ఆధ్వర్యంలోనే జరిగేవని వెల్లడైంది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066